JORDAR NEWS
విన్న అవినీతి అంతం - అదే మా పంతం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల్లో జోర్దార్ దినపత్రికలో పనిచేయుటకు మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
9848811424

RNI NO.TGTEL/25/A5224
# జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం – మా పంతం

JORDAR NEWS
విన్న అవినీతి అంతం - అదే మా పంతం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల్లో జోర్దార్ దినపత్రికలో పనిచేయుటకు మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
9848811424

కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 268 గురువారం, అక్టోబర్ 15 2026, పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

# కరీంనగర్ సివిల్ సప్లైస్ శాఖలో రూ. 5 కోట్ల ధాన్యం మాయంపై చర్యలు శూన్యం!

**-- డబుల్ షిఫ్టింగ్ మాటున భారీ కుంభకోణం. పిర్యాదు పిర్యాదు చేసిన పట్టించుకోని ఉన్నతాధికారులు**

కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి)
కరీంనగర్ జిల్లా పౌర సరఫరాల శాఖలో అధికారుల అక్రమాలు, బాధ్యతారహిత్యానికి సంబంధించిన బండారం ఒక్కొక్కటిగా బయటపడుతోంది. 2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి క్షేత్రస్థాయిలో ధాన్యం నిల్వలు లేకపోయినా, 'డబుల్ షిఫ్టింగ్' పేరిట కాగితాలపై మాయాజాలం సృష్టించి సుమారు రూ. 5 కోట్ల విలువైన కస్టమ్ మిల్లింగ్ రైస్ ధాన్యాన్ని గోల్‌మాల్ చేసిన ఉదంతం కలకలం రేపుతోంది. దీనిపై ఏడాది క్రితమే జిల్లా కలెక్టర్‌కు పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.




**కుంభకోణం వెనుక మతలబు**
రికార్డుల తారుమారు 2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మిల్లుల్లో ధాన్యం నిల్వలు లేనప్పటికీ, ఉన్నట్లుగా రికార్డులను తారుమారు చేసి తప్పుడు విధానాలకు తెరలేపారు. తదుపరి సీజన్‌కు కేటాయింపులు నిల్వలు లెకున్నా ఉన్నట్లు మళ్లీ 24-25 ఖరీఫ్ సీజన్‌కు ధాన్యాన్ని కేటాయించడం ద్వారా అక్రమాలకు పాల్పడ్డారు. ప్రభుత్వ ధనానికి భారీ గండి కొట్టరు అధికారుల పరోక్ష అండదండలు, నిబంధనలకు విరుద్ధమైన ఈ డబుల్ షిఫ్టింగ్ తంతు కారణంగా ప్రభుత్వానికి, సివిల్ సప్లై కార్పొరేషన్‌కు దాదాపు రూ. 5 కోట్ల మేర దాన్యం పక్కదారి పట్టింది.

**రైస్ మిల్లర్లపైనే చర్యలా? అసలు సూత్రధారులను కాపాడుతున్నదెవరు?**
ఈ గోల్‌మాల్‌లో కేవలం కిందిస్థాయి రైస్ మిల్లర్లపై మాత్రమే కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు బలపడుతున్నాయి. కానీ, ఈ తప్పులకు ప్రధాన కారణమైన, అవినీతిని ప్రోత్సహించిన జిల్లా స్థాయి అధికారైన డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ పాత్ర స్పష్టంగా ఉన్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. "ధాన్యం నిల్వలు లేవని తెలిసినా, పూర్తి ఆధారాలతో సహా ఏడాది క్రితమే జిల్లా కలెక్టర్‌కు, సివిల్ సప్లై కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఎలాంటి స్పందన లేదు. కేవలం రైల్ల మిల్లర్ల పైన చేస్తు చేస్తూ, కోట్ల రూపాయల అవినీతికి కారకులైన జిల్లా అధికారులను ఎందుకు కాపాడుతున్నారు?"నిజాయితీ మిల్లర్లు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి.

**ఉన్నత అధికారులు స్పందించేనా?**
ప్రభుత్వ ధనాన్ని కొల్లగొడుతున్న అధికారుల బండారం బట్టబయలైనా, ఆధారాలతో సహా ఫిర్యాదులు అందించినా సంబంధిత విభాగాలు నిద్రమత్తు వీడకపోవడం పలు సందేహాలకు తావిస్తోంది. ఇప్పటికైనా రాష్ట్రస్థాయి పౌర సరఫరాల శాఖ కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ గారు ఈ ఉదంతంపై ప్రత్యేక విచారణ జరిపించాలి. అవినీతికి పాల్పడి, ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టిన డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్‌పై కఠినమైన చట్టపరమైన, శాఖపరమైన చర్యలు తీసుకుని, దోషుల నుంచి నష్టపరిహారాన్ని రాబట్టాలని మిగత మిల్లర్స్, డిమాండ్ చేస్తున్నారు

# పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దళారుల దందా..

**ఏసీబీ దాడులు జరిగిన అధికారులు మారరా.??**
**అధికారుల పేరిట భారీ వసూళ్లు.**



( పెద్దపెల్లి జోర్దార్ ప్రతినిధి)!పెద్దపల్లి: జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం (ూ=ూ) అక్రమాలకు అడ్డాగా మారింది. సామాన్య ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని దళారులు, కొందరు ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్లు యథేచ్ఛగా దందా సాగిస్తున్నారు. అధికారుల పేరిట ప్రతి చిన్న పనికీ వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు సంచలన ఆరోపణలు వస్తున్నాయి.కమిషన్ల కోసమే కొర్రీలు!కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలను టార్గెట్ చేస్తూ దళారులు ఇక్కడ చక్రం తిప్పుతున్నారు. భూముల రిజిస్ట్రేషన్, మార్కెట్ విలువల సవరణ, జీపీఏ (ుూూ), లేదా నిషేధిత భూముల (22ూ) సాకులను చూపిస్తూ సామాన్యులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అధికారులు నేరుగా లంచాలు తీసుకోకుండా, తమకు నమ్మకమైన ప్రైవేట్ వ్యక్తులను మధ్యవర్తులుగా పెట్టుకుని 'కోడ్' రూపంలో రేట్లు నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. డబ్బులు ఇస్తే నిమిషాల్లో పూర్తయ్యే పని, ఇవ్వకపోతే రోజులు గడిచినా కావడం లేదని బాధితులు వాపోతున్నారు.ఏసీబీ నిఘా.. వరుస అరెస్టులుపెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ పరిధిలో అవినీతి ఏ స్థాయిలో ఉందో ఇటీవల జరిగిన ఏసీబీ (ూజదీ) దాడులే నిదర్శనం:ఖూ× ద్వారా లంచాలు: పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ మాజీ ఇన్‌ఛార్జ్ సబ్ రిజిస్ట్రార్ మంద కిరణ్ కుమార్ డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ఏకంగా ?1.06 లక్షల లంచాన్ని ఆన్‌లైన్ (ఖూ×) రూపంలో వసూలు చేస్తూ ఏసీబీకి చిక్కడం అప్పట్లో సంచలనం సృష్టించింది.మంథనిలో ట్రాప్: జిల్లాలోని మంథని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భూమి రిజిస్ట్రేషన్ కోసం ప్రైవేట్ వ్యక్తి రషీద్ ద్వారా ?16,500 లంచం తీసుకుంటూ సబ్ రిజిస్ట్రార్ కాసర్ల రాజేందర్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.ఈ వరుస ఘటనలతో ఏసీబీ అధికారులు పెద్దపల్లి జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. కార్యాలయాల్లో సీసీ కెమెరాలను ఉద్దేశపూర్వకంగా బంద్ చేయడం, అనధికారిక వ్యక్తులు లోపల కూర్చోవడంపై ఉన్నతాధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించినప్పటికీ దళారుల తీరు మారడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# చదివిన కోర్సు ఒకటి.. పదోన్నతి మరొకటా?

**◆వరంగల్ ప్రభుత్వ బాలుర ఐటీఐలో పదోన్నతిపై అభ్యంతరాలు**
**◆నిబంధనలకు విరుద్ధంగా డీటీవో పదోన్నతి ఇచ్చారంటూ ఫిర్యాదు**
**◆విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రికి సామాజికవేత్త రాధాకృష్ణ వినతి**

హైదరాబాద్, జోర్దార్ ప్రతినిధి:
తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థల్లో ఉద్యోగుల పదోన్నతుల వ్యవహారం వివాదాస్పదంగా మారుతోంది. చదివిన కోర్సుకు, నిర్వహించే ఉద్యోగ బాధ్యతలకు సంబంధం లేకుండా పదోన్నతులు కల్పిస్తున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా వరంగల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఒక ఉద్యోగికి డీటీవో పదోన్నతి కల్పించిన వ్యవహారంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

**కోర్సు అర్హతలపై సందేహాలు**
ప్రభుత్వ ఐటీఐల్లో కొన్ని కోర్సులు అందుబాటులో లేకపోయినా, ఆయా కోర్సులకు సంబంధించిన పదోన్నతులు ఎలా కల్పిస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉద్యోగుల విద్యార్హతలు, సాంకేతిక అర్హతలు, సంబంధిత కోర్సు అనుభవం, ప్రభుత్వ నిబంధనలను పరిగణనలోకి తీసుకోకుండా పదోన్నతులు ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే




వరంగల్ ఐటీఐలో జరిగిన పదోన్నతి వ్యవహారంలో వాస్తవాలు తేలాలంటే సంబంధిత రికార్డులను పరిశీలించాల్సి ఉంది.

**ముఖ్యమంత్రికి ఫిర్యాదు**
వరంగల్ ప్రభుత్వ బాలుర ఐటీఐలో డీటీవో పదోన్నతి వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని సామాజికవేత్త రాధాకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. పదోన్నతి పొందిన ఉద్యోగి విద్యార్హతలు, చదివిన కోర్సు, సంబంధిత ఉద్యోగానికి నిర్దేశించిన అర్హతలు, పదోన్నతి ఉత్తర్వులను పరిశీలించి వాస్తవాలను వెలికితీయాలని ఆయన కోరారు.

**అర్హతల ప్రకారమే పదోన్నతులు ఇవ్వాలి**
ప్రభుత్వ ఉద్యోగాల్లో పదోన్నతులు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ఉండాలని ఫిర్యాదుదారుడు కోరారు. అర్హత కలిగిన ఉద్యోగులకు అన్యాయం జరగకుండా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి, నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.వరంగల్ ప్రభుత్వ బాలుర ఐటీఐలో డీటీవో పదోన్నతికి సంబంధించిన అర్హతలు, నియామక నిబంధనలు, అధికారిక ఉత్తర్వులు వెలుగులోకి వస్తే ఈ వ్యవహారంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. సంబంధిత శాఖ అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. గత ప్రిన్సిపాల్ జూమ్లా నాయక్ హయంలో ఐటిఐ అవసరాల కోసం డిటిఓ ప్రమోషన్ కోసం ఉపయోగించుకున్నారని కొన్ని కోర్సులను రద్దు చేయడం వల్ల డిటిఓ ప్రమోషన్లలో ఎంప్లాయిబ్ స్కూల్స్ ఉన్నవారికి ఇచ్చామనీ సర్కార్ నిబంధన ప్రకారం ఇచ్చామని ఇందులో తమ తప్పు ఏమీలేదని ప్రిన్సిపాల్ చందర్ వివరణ ఇచ్చారు కాగా భద్రాద్రి జోన్ నాలుగులో ఉన్న నిరుద్యోగులకు ఈ పదోన్నతి వల్ల తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పదోన్నతి రద్దు చేయబోతే ధర్నా చేస్తామని ఆ ట్రేడ్ ఉద్యోగులు కోరారు

# కరీంనగర్ కొత్త జిల్లా విద్యాశాఖ అధికారి కు సమస్యల స్వాగతం మాల.

**- పదవ తరగతి మూల్యాంకనంలో నిధుల గోల్‌మాల్..!**
**- 57.22 లక్షలకు గాను 67.19 లక్షల బిల్లులు మంజూరు ..!**
**- ఉపాధ్యాయుల పారితోషికాల్లో కోత.. అదనపు సిబ్బంది**
**-నియామకాలతో రూ.9.97 లక్షల భారం..**
**- తాగునీరు, స్నాక్స్, లేబర్ ఛార్జీల పేరుతో అనుమానాస్పద ఖర్చులు**
**- జిల్లా విద్యాశాఖ తీరుపై తీవ్ర విమర్శలు**

(కరీంనగర్ ప్రత్యేక ప్రతినిధి)
గత జిల్లా విద్యాశాఖ అధికారి ఇద్దరు కలెక్టర్లచే తిరస్కరణ గురై విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ కులస్ నుండి ఆగ్రహాన్ని గురై ఇలాంటివి తనిఖీలు చేయకుండా జిల్లాలో 11వ స్థానానికి నెట్టివేసిన విషయం మర్చిపోకముందే కొత్త ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారిగా వినయ్ సాగర్ బుధవారం విధుల్లో చేరారు ఆయనకు కరీంనగర్ జిల్లాలో సంవత్సర స్వాగతం పలుకుతున్నాయి సమస్యల వివాదాస్పద జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు తర్వాత ఆరుగురు ఫుల్ ఎడిషన్ చార్జి డి ఓ లు కొనసాగే జిల్లా విద్యాశాఖను చెడగొట్టారుపదో తరగతి జవాబుపత్రాల మూల్యాంకనం పేరుతో జిల్లా విద్యాశాఖలో నిధుల వినియోగంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర విద్యాశాఖ మంజూరు చేసిన నిధులను నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేసి, చివరకు మూల్యాంకనంలో పాల్గొన్న ఉపాధ్యాయుల పారితోషికాల్లో కోత విధించడం వివాదాస్పదంగా మారింది. అదనపు సిబ్బంది నియామకాలు, అవసరం లేని ఖర్చులు, నిబంధనలకు విరుద్ధమైన బిల్లులతో ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం మోపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.2025 ఏప్రిల్ 7 నుంచి 15 వరకు కరీంనగర్‌లో పదో తరగతి జవాబుపత్రాల మూల్యాంకనాన్ని జిల్లా విద్యాశాఖ నిర్వహించింది. కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన ఉపాధ్యాయులను ప్రధాన పరీక్షకులు, సహాయ పరీక్షకులు, ప్రత్యేక సహాయకులు, సబ్జెక్టు నిపుణులు, బార్‌కోడ్ అధికారులు, అటెండర్లుగా నియమించి మొత్తం 2,19,461 జవాబుపత్రాలను మూల్యాంకనం చేశారు.
మంజూరు కంటే రూ.9.97 లక్షలు అధిక వ్యయంమూల్యాంకన నిర్వహణ కోసం రాష్ట్ర విద్యాశాఖ రూ.57.22 లక్షలు మంజూరు చేసింది. అయితే జిల్లా విద్యాశాఖ రూ.67.19 లక్షలు ఖర్చు చేసినట్లు బిల్లులు సమర్పించింది. అంటే మంజూరైన నిధుల కంటే రూ.9.97 లక్షలు అదనంగా వ్యయం చేసినట్లు రికార్డులు చూపుతున్నాయి. ఈ అదనపు వ్యయం ఎలా జరిగింది? ఎవరికి అనుమతి ఉంది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఉపాధ్యాయులకే కోతనిధుల కొరతను కారణంగా చూపుతూ మూల్యాంకనంలో పాల్గొన్న ఉపాధ్యాయుల పారితోషికాల్లో కోత విధించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. అధికారులు చేసిన అధిక వ్యయానికి ఉపాధ్యాయులనే బలిచేయడం సమంజసం కాదని ఉపాధ్యాయ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.తాగునీరు, స్నాక్స్ పేరుతో భారీ బిల్లులుకేవలం తొమ్మిది రోజుల మూల్యాంకనానికి తాగునీటి కోసం రూ.93,400 ఖర్చు చేసినట్లు బిల్లులు సమర్పించడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అలాగే అధికారుల టీ, అల్పాహారం పేరుతో రూ.40 వేల వరకు ఖర్చు చేసినట్లు క్యాటరింగ్, హోటల్ బిల్లులు చూపినట్లు సమాచారం. ఈ ఖర్చుల అవసరం, వాటి నిజానిజాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.అటెండర్లు ఉండగానే లేబర్ ఛార్జీలుజిల్లా విద్యాశాఖ పరిధిలోని అటెండర్లు విధులు నిర్వహించినప్పటికీ, అదనంగా లేబర్ ఛార్జీల పేరుతో రూ.50 వేల బిల్లులు చెల్లించడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. అసలు ఆ పనులు ఎవరు చేశారు? ఏ ప్రాతిపదికన చెల్లింపులు జరిగాయి? అనే అంశాలపై స్పష్టత లేదు.
అవసరం లేని నియామకాలతో అదనపు భారంమూల్యాంకనానికి అవసరమైన దానికంటే ఎక్కువ మంది సిబ్బందిని నియమించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా సుమారు 40 మంది వ్యాయామ ఉపాధ్యాయులను, ఇతర ఉపాధ్యాయులను ప్రత్యేక సహాయకులుగా నియమించడం వల్ల దాదాపు రూ.2 లక్షల వరకు అదనపు పారితోషిక భారం పడినట్లు తెలుస్తోంది. ఈ నియామకాలు నిబంధనల మేరకే జరిగాయా? లేక ఇష్టారాజ్యంగా చేపట్టారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.విచారణ జరపాలనే డిమాండ్మంజూరైన నిధులకు మించి ఖర్చులు, అనుమానాస్పద బిల్లులు, ఉపాధ్యాయుల పారితోషికాల్లో కోత, నిబంధనలకు విరుద్ధమైన సిబ్బంది నియామకాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. జిల్లా విద్యాశాఖలో జరిగిన ఈ ఆర్థిక వ్యవహారాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుతున్నారు.

## తెలంగాణలో పెట్టుబడులకు పూర్తి భద్రత

# లాభం సత్వర అనుమతులు

**■పెట్టుబడులు పెట్టే యువ పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం ప్రత్యేక ఆహ్వానం పలుకుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.**
**■కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలసీ పెరాలసిస్ లేదన్నారు.**



హైదరాబాద్ : : పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు తెలంగాణ ఓ భరోసా అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ రైజింగ్ పాలసీతో అనుకూలమైన విధానాలను అనుసరిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ హైటెక్స్?లో సమాఖ్య సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. జనాభా శాతాన్ని మించి తెలంగాణ రాష్ట్రం జీడీపీకి తన వాటా అందిస్తోందిన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలసీ పెరాలసిస్ లేదని మంచి పాలసీతో ఎవరు వచ్చినా ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ఏ దేశ ఆర్థిక వ్యవస్థ బలపడ్డా అందులో మహిళల భాగస్వామ్యం ఉన్న దేశమే అత్యధికంగా ఆర్థికంగా ఎదిగిన దేశమని రేవంత్ రెడ్డి తెలిపారు. అందుకే రాష్ట్రంలో మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ పెట్టుబడులు పెట్టే యువ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆహ్వానం పలుకుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. కొత్త పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూమి, రాయితీలు, ప్రోత్సాహకాలతో సమగ్ర విధానం రూపొందించిందన్నారు. తెలంగాణను మూడు ఎకనామిక్ జోన్లుగా అర్బన్, పెరి-అర్బన్, రూరల్ విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. సర్వీస్?, తయారీ, వ్యవసాయ రంగాలకు సమప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వ ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.2034 నాటికి ట్రిలియన్ డాలర్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# యువతకు స్ఫూర్తి అబ్దుల్ కలాం

రాష్ట్ర పతి పదవికి వన్నె తెచ్చిన మేధావుడ
రామేశ్వరం నీ జన్మస్థలం,
భారతదేశమే నీ కుటుంబం!
విజ్ఞానమే నీ ఆయుధం,
దేశసేవే నీ పరమ ధ్యేయం!
క్షిపణుల రంగంలో కీర్తి సంపాదించి,
ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించి,
రాష్ట్రపతి భవనానికే వన్నె తెచ్చి,
భారతమాత ముద్దుబిడ్డగా నిలిచావు!
పదవులు ఉన్నా నిరాడంబరత నీ సొంతం,
పిల్లలపై ప్రేమే నీ గొప్ప సంపద!
నీ మాటలు మాకు వెలుగుబాటలు,
నీ ఆశయాలు మాకు విజయ సోపానాలు!
నీవు లేని లోటు తీరనిదైనా,
నీ స్ఫూర్తి ఎప్పటికీ చెరిగిపోదు!
ప్రతి యువకుని కలలో నీవుంటావు,
భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తావు!
కలలు కనండి యువతరమా,
కలలను నిజం చేసుకోండి!
కష్టపడి ముందుకు సాగండి,
విజయ శిఖరాలను అధిరోహించండి!
పేదింట పుట్టినా గొప్ప మనసు,
దేశం కోసం అంకితమైన జీవితం!
ఆకాశాన్ని అందుకోవాలని ఆశపడ్డావు,
అందని శిఖరాలను అధిరోహించాలని కల కన్నావు!
యువతలో స్ఫూర్తిని నింపావు,
భారతదేశానికి గర్వకారణమయ్యా
శాస్త్రవేత్తగా పేరు తెచ్చి,
భారత కీర్తిని పెంచిన మహనీయుడు!
సాధారణ జీవితం, ఉన్నతమైన ఆలోచన,
ప్రతి హృదయంలో నింపిన ప్రేరణ!
నీ ఆశయాలు మాకు మార్గదర్శకం,
ఓ కలాం గారూ! మీరే మా ఆదర్శం!
మీ బాటలో పయనిస్తాం

**అక్టోబర్ 15న అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా**



కామిడి సతీష్ రెడ్డి
అరుణోదయ కాలనీ
గోపాల్ పూర్ హన్మకొండ

# ఆర్థిక ఆధారిత రిజర్వేషన్లకు ప్రత్యేక చట్టం తేవాలి

- **అన్ని వర్గాల పేదలకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సమన్యాయం కల్పించాలి**

**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**కులమతాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాల్లోని ఆర్థికంగా వెనుకబడిన పేదలకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేలా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఓసీ జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి కోరారు. అన్ని సామాజిక వర్గాల ఆర్థిక స్థితిగతులపై సమగ్ర అధ్యయనం చేసేందుకు చట్టబద్ధ కమిషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.
బుధవారం హుజురాబాద్ లోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్‌లో పోరెడ్డి శంతన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల సాధన ఉద్యమానికి ఓసీ జేఏసీ తో పాటు బహుజన కుల సంఘాలు



సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ప్రస్తుతం అమలవుతున్న రిజర్వేషన్ విధానంలో అర్హులైన పేదలందరికీ సమాన అవకాశాలు అందేలా మార్పులు తీసుకురావాలని నాయకులు కోరారు. అవసరమైతే రాజ్యాంగ సవరణ పై పార్లమెంట్ లో చర్చించి శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు.
సామాజిక ఉద్యమకారుడు ప్రవీణ్ ఆరోరా ఆధ్వర్యంలో ఢిల్లీలోని రాజ్‌ఘాట్ నుంచి చేపట్టిన దేశవ్యాప్త రథయాత్రకు మద్దతుగా ఈ నెల 26న పరకాలలో సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న బహిరంగ సభకు హుజురాబాద్, హుస్నాబాద్ నియోజక వర్గాల నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సభకు 50 వేల మందిని సమీకరించనున్నట్లు తెలిపారు. అనంతరం సభ గోడపత్రికలనుఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ సంధి తిరుపతిరెడ్డి, ఓసీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చందుపట్ల నర్సింహారెడ్డి, పెండ్యాల రాంరెడ్డి, ఎడవెల్లి కొండాల్ రెడ్డి,మహిళా విభాగం అధ్యక్షురాలు తాటకొండ ప్రభావతి, బ్రాహ్మణ సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ విష్ణుదాసు గోపాల్ రావు,ఆర్యవైశ్య సంఘాల నేత తాటిపల్లి రాజన్న, సోషల్ మీడియా కన్వీనర్ రావుల కిరణ్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు వర్ధినేని రవీందర్ రావు, వెంకట్ రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్,బీసీ సంఘాల రాష్ట్ర కార్యదర్శి బచ్చు ఆనందం,దళిత సంఘాల నాయకులు వేల్పుల రత్నం, బత్తుల రాయలింగు, కంకనాల జనార్ధన్ రెడ్డి, ఏనుగు చొక్కా రెడ్డి, గూడూరి స్వామిరెడ్డి, బజాజ్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల బస్టాండ్‌లో చిన్నారి వెండి కడియాల చోరీకి యత్నం

**జోగులాంబ గద్వాల,(జోర్దార్ ప్రతినిధి)**గద్వాల బస్టాండ్‌లో బుధవారం చిన్నారి కాళ్లకు ఉన్న వెండి కడియాలను దొంగిలించేందుకు ప్రయత్నించిన వ్యక్తిని కుటుంబ సభ్యురాలు పట్టుకుంది. బస్సు ఎక్కే సమయంలో ఓ కడియాన్ని దొంగిలించి, మరో కడియాన్ని తీసేందుకు యత్నించగా అప్రమత్తమైన మహిళ అతడిని పట్టుకుని నిలదీసింది. చోరీకి గురైన కడియాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంది. ఈ ఘటనతో బస్టాండ్‌లో కొద్దిసేపు కలకలం నెలకొంది.



# భద్రకాళీ అమ్మవారు మహాలక్ష్మి అలంకారంలో దర్శనం



**వరంగల్,(జోర్దార్ ప్రతినిధి)**వరంగల్ శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారిని మహాలక్ష్మిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సూర్యప్రభ వాహనంపై సావిత్రి మాతగా, సాయంత్రం హంస వాహనంపై బ్రాహ్మీమాతగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ రూపాలను దర్శించడం వల్ల ధర్మనిష్ఠ, మేధాశక్తి, మంచి చెడుల విచక్షణ కలుగుతాయని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ రామల సునీత, ప్రధానార్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో నిర్మిస్తున్న నూతన రథాన్ని స్వామివారు పరిశీలించారు.
భద్రకాళీ సేవా సమితి కన్వీనర్ అయితా గోపీనాథ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం, రాత్రి అన్నదానం నిర్వహించారు. హరికథ, భక్తి సంగీతం,కర్ణాటక సంగీతం,కూచిపూడి నృత్య ప్రదర్శనలు భక్తులను అలరించాయి.

# బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన వొడితల ప్రణవ్

**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని బతుకమ్మ సొల్లలో సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. నిమజ్జనం సమయంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రత, లైటింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం



- **వొడితల ప్రణవ్**

**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, సొంతింటి కలను సాకారం చేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని 29వ వార్డులో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారులు ప్రభుత్వానికి, ప్రణవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను త్వరలో మంజూరు చేస్తామని ప్రణవ్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, స్థానిక కౌన్సిలర్ మొగిలి, ఇతర కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమ పథకాల ప్రకటనపై పాలాభిషేకం



- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు తదితరులకు కృతజ్ఞతలు**

**రామగిరి జోర్దార్ ప్రతినిధి:**రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాల వాటా, సొంత ఇంటి పథకం, డిస్మిస్ కార్మికులను వన్‌టైం సెటిల్‌మెంట్ కింద తిరిగి తీసుకోవడం, మారుపేర్ల సమస్య పరిష్కారం వంటి అంశాలపై హర్షం వ్యక్తం చేస్తూ ఫిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ ఆధ్వర్యంలో నాయకులకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ-3 ఏరియా ఉపాధ్యక్షుడు కోటా రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి సంబంధించి ప్రకటించిన నిర్ణయాల పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, సంజీవరెడ్డి, జనక్‌ప్రసాద్‌లకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్, కేంద్ర కార్యదర్శులు ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమారస్వామి, బిక్ష నాయక్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ దుండె రాజేందర్, బేస్ వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ కే.ఎన్.చారి, భద్రతా కమిటీ సభ్యులు బండ సమ్మయ్య, అబ్దుల్ కాసిం, గని కమిటీ సభ్యులు గిరవైన కొమురయ్య, బుచ్చయ్య, రాళ్లబండి రవీందర్, పెద్ది సమ్మయ్య, వెంకన్న యాదవ్, అంజయ్య, శ్రీనివాస్, కోటిలింగం, లింగారెడ్డి, ధర్మేంద్రసింగ్, లక్ష్మణ్, అంజి, యాకూబ్ తదితరులు, కార్మికులు పాల్గొన్నారు.

# కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం లద్నాపూర్ దుర్గమ్మ తల్లి!



- **అమ్మవారికి రూ.11,500 విలువైన వెండి పట్టీలు బహూకరించిన బుద్ధర్తి బుచ్చయ్య--విజయ దంపతులు**
- **మొక్కు నెరవేరడంతో అమ్మవారికి మొక్కు చెల్లింపు**

**రామగిరి జోర్దార్ ప్రతినిధి:**కోరిన కోర్కెలు తీర్చే దుర్గమ్మ తల్లిపై భక్తితో ఓ దంపతులు తమ మొక్కును చెల్లించుకున్నారు. రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలోని శ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయంలో గత 14 సంవత్సరాలుగా దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొలువుదీరుతున్న అమ్మవారికి ప్రముఖ వ్యాపారవేత్త, మాజీ సర్పంచ్ బుద్ధర్తి బుచ్చయ్య, రామయ్యపల్లె ఉపసర్పంచ్ బుద్ధర్తి విజయ దంపతులు సుమారు రూ.11,500 విలువైన వెండి పట్టీలను బహూకరించారు. ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ.. శ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొలువుదీరే దుర్గమ్మ తల్లి ఎంతో మహిమాన్వితమైందని తెలిపారు.
గత ఏడాది అమ్మవారికి మొక్కుకున్న కోరిక నెరవేరడంతో కృతజ్ఞతగా ఈ ఏడాది అమ్మవారిని దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నామని పేర్కొన్నారు.
అమ్మవారికి వెండి పట్టీలు సమర్పించిన బుద్ధర్తి బుచ్చయ్య--విజయ దంపతులను ఆలయ కమిటీ చైర్మన్ బర్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి కిషోర్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. అనంతరం అమ్మ వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దుర్గాభవాని భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.

# తప్పుడు ఆరోపణలు చేస్తే న్యాయపోరాటం చేస్తా

- **పత్తి కృష్ణారెడ్డి**

**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**రాజకీయ దురుద్దేశంతో తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని వెంకట్రావుపల్లి సర్పంచ్ అనిత భర్త, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పత్తి కృష్ణారెడ్డి ఆరోపించారు. బుధవారం హుజురాబాద్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజినీకుమార్ యాదవ్ చేసిన ఆరోపణలను ఖండించారు. 2019లో తన సోదరుడు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి నుంచి ఎకరం నాలుగు గుంటల భూమిని చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నానని తెలిపారు. ఓదెలు కుటుంబంతో తనకు ప్రత్యక్ష ఆర్థిక లావాదేవీలు లేవని, బకాయి చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ రూ.2.70 లక్షల చెక్కును తిరస్కరించారని పేర్కొన్నారు. తనపై అసత్య ప్రచారం ఆపకపోతే పరువునష్టం దావా, క్రిమినల్ చర్యలు తీసుకుంటానని పత్తి కృష్ణారెడ్డి హెచ్చరించారు.




# ఇంద్రకీలాద్రిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ

**అమరావతి :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ విజయవాడలోని ఇంద్రకీలాద్రి కి చేరుకున్నారు. బుధవారం రాత్రి 7 గంటలకు ఆలయానికి చేరుకున్న రాష్ట్రపతికి హోంమంత్రి అనిత, ఎంపీ కేశినేని చిన్ని, విజయవాడ దుర్గమ్మ ఆలయ చైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ తదితరులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదల ప్రకారం పూర్ణకుంభంతో ముర్మూకు స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనంతరం పట్టువస్త్రాలు, శేషవస్త్రం, అమ్మవారి



చిత్రపటాన్ని రాష్ట్రపతికి అందజేశారు

# రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు హరీశ్ రావు ఆర్థిక సాయం

**జోగులాంబ గద్వాల,జోర్దార్ ప్రతినిధి:**గట్టు మండలం ఇందువాసి గ్రామానికి చెందిన వలస కూలీలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం, పలువురు గాయపడటంతో బుధవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీశ్ రావు గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు. గాయపడిన వారిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ఆర్థిక సాయం అందిస్తూ మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, బాస్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక గర్జన సభకు

## గ్రామాల నుంచి గులాబీ జోరు

- సింగరేణి కార్మిక గర్జన కేటీఆర్ సభకు లద్నాపూర్ బీఆర్ఎస్ శ్రేణులు
- కార్మికుల హక్కులు, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా మహాసభకు సంఘీభావం



**మంథని, జోర్దార్ ప్రతినిధి:**సింగరేణి కార్మికుల సమస్యలు, హక్కులు, సంక్షేమ అంశాలపై గళమెత్తేందుకు గోదావరిఖని సింగరేణి స్టేడియంలో అక్టోబర్ 14న నిర్వహించిన కార్మిక గర్జన మహాసభకు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లాయి. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ సభకు మద్దతుగా రామగిరి మండలంలోని లద్నాపూర్ నుంచి పార్టీ కార్యకర్తలు, అభిమానులు బయలుదేరారు.

**కార్మిక సమస్యలపై గళమెత్తేందుకు..**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు, వారి సంక్షేమం, సంస్థ భవిష్యత్తుకు సంబంధించిన అంశాలను సభ వేదికగా ప్రస్తావించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కార్మికులకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయడంతో పాటు, వారి హక్కుల పరిరక్షణకు తమ మద్దతు ఉంటుందని నాయకులు పేర్కొన్నారు.

గ్రామాల నుంచి గులాబీ శ్రేణుల కదలిక

లద్నాపూర్ నుంచి కార్యకర్తలు సమూహాలుగా బయలుదేరడం స్థానికంగా రాజకీయ చర్చకు దారితీసింది. పార్టీ పిలుపు మేరకు సభకు హాజరై కార్మికులకు సంఘీభావం తెలపాలని కార్యకర్తలు నిర్ణయించుకున్నట్లు సమాచారం. జై కేసీఆర్, జై పుట్ట మధు నినాదాలతో తమ పార్టీ నాయకత్వానికి మద్దతు ప్రకటించారు.సింగరేణి సంస్థ ప్రయోజనాలు, కార్మికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం వంటి అంశాలు ఈ మహాసభలో ప్రధానంగా చర్చకు వచ్చే అంశాలుగా బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నాయి.

కార్మికుల సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే సభ ఉద్దేశ మని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

కార్మికుల సమ స్యలపై రాజకీయ పార్టీల వైఖరి, వాటి పరిష్కా రానికి తీసుకునే చర్యలు సింగరేణి ప్రాంతంలో ప్రాధాన్యం సంతరించుకుంటున్న నేపథ్యంలో ఈ సభకు బీఆర్ఎస్ శ్రేణుల తరలింపు ప్రాధాన్యం సంతరించుకుంది.

## బతుకమ్మ

బతుకమ్మ బతుకమ్మ
"బతుకు" అమ్మ అంటూ
పూలనే పేర్చినారు పడతులు
పూజలే చేసినారు
॥ బతుకమ్మ ॥
ప్రకృతి మాతకు బంగారు వన్నెతో
తంగెడుపూలు కూర్చారు తరుణులు
తన్మయత్వము చెందినారు
॥ బతుకమ్మ ॥
తెల్ల గునుగుపూవు చందురుని వంటిదని
కట్టలుగా కట్టినారు కన్యలు
రంగులలో ముంచినారు
॥ బతుకమ్మ ॥
తీరొక్క పూలతో సద్దుల బతుకమ్మ
సక్కంగ పేర్చినారు తల్లులు
సల్లంగ సాగనంపరు
॥ బతుకమ్మ ॥
గౌరమ్మ పూజచేసి
గంగమ్మ కర్పించి
ఇద్దరిని ఒకటి చేసారు ఇంతులు
ఈశ్వరుని కర్పించినారు
॥ బతుకమ్మ ॥



కొమ్మిడి గోవర్ధన్ రెడ్డి

## ఎనిమిదేళ్లుగా పనిచేసిన సిబ్బందిని

# తిరిగి విధుల్లోకి తీసుకోవాలి




- హైదరాబాద్‌లో 33 జిల్లాల డీసీపీయూ సిబ్బంది ధర్నా
- రాజన్న సిరిసిల్లలో తొలగించిన ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్

**హైదరాబాద్, జోర్దార్ ప్రతినిధి:**రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం (డీసీపీయూ)లో ఎనిమిదేళ్లుగా కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేసి తొలగించబడిన పాత సిబ్బందిని వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం హైదరాబాద్‌లోని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సంచాలకుల కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణలోని 33 జిల్లాలకు చెందిన సిబ్బందితో పాటు సుమారు 200 మంది నిరసనలో పాల్గొని, శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శృతి ఓజాకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ, బాల్య వివాహాల నివారణ, బాల కార్మికుల గుర్తింపు, అనాథలు, నిరాదరణకు గురైన పిల్లలకు సహాయం, ఆపదలో ఉన్న బాలలకు రక్షణ కల్పించడం వంటి కీలక సేవలను పాత సిబ్బంది అందించారని తెలిపారు. ఎనిమిదేళ్ల అనుభవం ఉన్న ఉద్యోగులను విధుల నుంచి తొలగించడంతో వారు ఆర్థికంగా, కుటుంబపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత సిబ్బందిని తొలగించి వారి స్థానాల్లో చేపట్టిన కొత్త నియామకాలపై నిరసనకారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. నియామకాల్లో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు జరిగినట్లు తేలితే చర్యలు తీసుకుని, అర్హులైన పాత సిబ్బందికి తిరిగి ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే జనగామ జిల్లాలో జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేసి, అక్కడ గతంలో పనిచేసిన పాత సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. బాలల పరిరక్షణ రంగంలో దీర్ఘకాలిక అనుభవం కలిగిన సిబ్బంది సేవలను ప్రభుత్వం గుర్తించి, తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో తొలగించిన పాత సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవడంతో పాటు, కొత్త నియామకాలపై విచారణ జరిపి న్యాయం చేయాలని నిరసనకారులు ప్రభుత్వాన్ని కోరారు.

# పెద్దపల్లి జిల్లాలో రైస్ మిల్ కుంభకోణం

# సామర్థ్యానికి మించి ధాన్యం కేటాయింపు?

- రెండు టన్నుల మిల్లుకు 4,211 టన్నుల సీఎంఆర్
- పవనసుత రైస్ మిల్లులో మరోసారి విజిలెన్స్ అధికారుల తనిఖీలు




**మంథని జోర్దార్ ప్రతినిధి :**రైస్ మిల్లు సామర్థ్యానికి మించి ధాన్యం కేటాయించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.పవనసుత రైస్ మిల్లుపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు నిర్వహించిన తనిఖీలు మండలిలో మరోసారి చర్చనీయాంశంగా మారాయి. కేవలం రెండు టన్నుల సామర్థ్యం కలిగిన చిన్న రైస్ మిల్లుకు 4,211 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయింపు ఎలా..? అనే ప్రశ్నలు తనిఖీలకు వచ్చిన అధికారుల నుంచి వెలువెత్తుతున్నాయి.ఇప్పటికే కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ధాన్యం వ్యవహారంలో అవకతవకలు జరిగాయంటూ ఆరోపణలు ఎదుర్కొన్న ఈ మిల్లుపై మరోసారి అధికారులు దృష్టి సారించడం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో ఈ మిల్లుకు సంబంధించిన ధాన్యం కేటాయింపులు, సీఎంఆర్ బియ్యం అప్పగింతల విషయంలో ఫిర్యాదులు రావడం, మిల్లు యజమాని రావికంటి పవన్ కుమార్ పై విచారణ జరగడంతో పాటు ఈ వ్యవహారంలో ఆయన జైలుకు వెళ్లిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో అదే రైస్ మిల్లుపై తాజాగా మళ్లీ తనిఖీలు నిర్వహించడం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజిలెన్స్ రైస్ మిల్లును తనిఖీ చేస్తున్న అధికారులు అండ్ ఎన్ఫోర్స్ మెంట్ డీజీ దేవేంద్ర సింగ్ చౌహాన్ ఆదేశాల మేరకు హైదరాబాద్ చెందినకు విజిలెన్స్ ఇన్స్పెక్టర్ రమేష్, స్థానిక తహసీల్దార్ రామకృష్ణ, ఫుడ్ ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి రైస్ మిల్లులో సోమవారం తనిఖీ చేయడంతో పాటు వీడియోలు తీయించారు. ఈ విషయమై విజిలెన్స్ ఇన్స్పెక్టర్ను వివరాలు అడుగగా.. రైస్ మిల్లుపై ఫిర్యాదులు రాగా డీజీ ఆదేశాల మేరకు తనిఖీ చేసినట్లు చెప్పారు.2021-22 ఆర్థిక సంవత్సరంలో వానాకాలం, యాసంగి పంటలకు సంబంధించి ఈ రైస్ మిల్లుకు ప్రభుత్వం 4211 మెట్రిక్ టన్నులు (42 వేల క్వింటాళ్లు) ధాన్యాన్ని కేటాయించింది. ఈ ధాన్యం విలువ సుమారు రూ. 12 కోట్లు ఉంటుందన్నారు. ఈ మిల్లులో సీఎంఆర్ కు సంబంధించిన ఎలాంటి ధాన్యం నిలువలు లేవన్నారు.

2021-22 ఆర్థిక సంవత్స రంలో ఈ మిల్లుకు ఇంత సీఎంఆర్ ధాన్యాన్ని కేటాయించిన డీఈఓను విచారణ నిర్వహించిన అనంతరం ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

# శాంతినగర్‌లో దుర్గామాతకు

## ప్రత్యేక పూజలు



**జోగులాంబ గద్వాల,(జోర్దార్ ప్రతినిధి):** శాంతినగర్‌లోని శ్రీరాములవారి ఆలయంలో దుర్గామాత పూజలను పురస్కరించుకుని మంగళవారం ప్రత్యేక పూజలు, చండీ హోమం నిర్వహించారు.

కిరణ్, రేణుక దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

గణపతి పూజ, నవగ్రహ పూజ, కుంకుమార్చన, లలితా సహస్ర నామ పారాయణం, పూర్ణాహుతి తదితర కార్యక్ర మాలు నిర్వహించారు.

సుమారు 150 మంది భక్తులు పాల్గొనగా, అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# సద్దుల బతుకమ్మ సందర్భంగా

## మహిళా కార్మికులకు చీరల పంపిణీ



- బెల్లం శ్రీను, జ్యోతి ఆధ్వర్యంలో కార్యక్రమం

**రామగిరి, జోర్దార్ ప్రతినిధి:**సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సింగరేణి ఆర్జీ-3 జనరల్ మేనేజర్ కార్యాలయంలో మహిళా పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, ఆర్జీ-3 జనరల్ మేనేజర్ సుంకరి మధుసూదన్ పాల్గొని మహిళా కార్మికులకు తమ చేతుల మీదుగా చీరలు అందజేశారు.ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సివిల్ సూపర్వైజర్ బెల్లం శ్రీను, కార్యాలయ గుమస్తా జ్యోతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళా కార్మికులకు చీరలు అందజేసి పండుగ సంతోషాన్ని పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కాటం సత్యం, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం



- 18న సింగరేణిలో బతుకమ్మ సంబరాలు
- ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియా ఆధ్వర్యంలో వేడుకలు

**రామగుండం, జోర్దార్ ప్రతినిధి:**సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల్లో బుధవారం రెండు కార్యక్రమాలు నిర్వహించారు. ఒకవైపు నైనీ ఏరియాకు బదిలీపై వెళ్తున్న ఏరియా భద్రతాధికారి అబ్దుల్ షబ్బిరుద్దీన్‌ను అధికారులు ఘనంగా సన్మానించగా, మరోవైపు ఈ నెల 18న సద్దుల బతుకమ్మ, కుటుంబ వేడుకలను నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటించారు.

**బదిలీపై వెళ్తున్న అధికారికి ఆత్మీయ సన్మానం**

రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల్లో ఏరియా భద్రతాధికారిగా విధులు నిర్వహిస్తూ ఒడిశా రాష్ట్రంలోని నైనీ ఏరియాకు బదిలీపై వెళుతున్న అబ్దుల్ షబ్బిరుద్ధిన్‌ను బుధవారం జీఎం కార్యాలయంలో సత్కరించారు. రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకరి మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, వివిధ విభాగాల అధిపతులు ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఏరియాలో ఆయన విధేయతతో, అంకితభావంతో అందించిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. కొత్త ప్రాంతంలోనూ సమర్థవంతంగా విధులు నిర్వహించి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎంలు ఎం. రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఎ. ఉదయభాస్కర్, ప్రాజెక్టు అధికారి ప్రవీణ్ వి. ఫ్యాటింగ్, ఏరియా భద్రతాధికారి జి. లక్ష్మీనారాయణ, విభాగాధిపతులు బి.టి. మురళీకృష్ణ, డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, అఫ్సర్ పాషా, కె. ఐలయ్య, రవికుమార్, రాజా రవిచరణ్, ఆసిఫ్ యాసిన్, జ్ఞాన సంబంధన్, శ్రీకాంత్, ఎం.డి. ఆసిఫ్, విక్రమ్, కోల శ్రీనివాస్, సుజీత్ తదితర అధికారులు పాల్గొన్నారు.సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల ఆధ్వర్యంలో ఈ నెల 18న ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి సద్దుల బతుకమ్మ, కుటుంబ వేడుకలను నిర్వహించనున్నారు. రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఈ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్జీ-3, ఏపీఏ అధికార ప్రతినిధి బి. సుదర్శనం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఉత్సాహంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా బతుకమ్మ ఆటపాటలతో పాటు, అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలకు పోటీలు నిర్వహించనున్నారు. ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు మరో పది ప్రోత్సాహక బహుమతులను అందజేయనున్నారు.

సింగరేణి ఉద్యోగులు, వారి కుటుం బ సభ్యులు, కాలనీల మహిళలు బతుకమ్మలతో అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని బి. సుదర్శనం కోరారు.

## అక్షరానికి అలుపు లేదు..!

ఓటమిని జయించడానికి
పదునైన అక్షరమే కావాలి
తొవ్వ వెంట నడవటానికి
ధైర్యాన్నిచ్చే అక్షరమే కావాలి
గమనానికి ఆశయమున్నట్లుగా
అలుపు లేని అక్షరమే కావాలి
జీవితమంటే అక్షర ప్రయాణం
నదిలా ప్రవహించడమే కావాలి..!



- గోపగాని రవీందర్
9440979882

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# గద్వాలలో విస్తృత వాహన తనిఖీలు



**జోగులాంబ గద్వాల జిల్లా,(జోర్దార్ ప్రతినిధి)**గద్వాల పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. ఫ్లైఓవర్ టీ జంక్షన్ వద్ద పట్టణ ఎస్సై శ్రీనివాస్, సీఐ టంగుటూరి శ్రీను ఆధ్వర్యంలో, మేలచెరువు చౌరస్తాలో రూరల్ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాల ధ్రువపత్రాలను పరిశీలించి, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తనిఖీలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వాహనదారులు హెల్మెట్, సీటు బెల్టు తప్పనిసరిగా వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్పీ సూచించారు.

# నిన్న బీటీ రోడ్డు.. నేడు విద్యుత్ వెలుగులు

- జీలకుంట అభివృద్ధికి శ్రమిస్తున్న సర్పంచ్ రాగిడిమంగ



**ఓదెల జోర్దార్ విలేఖరి:**పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జిలకుంట గ్రామ సర్పంచ్ రాగిడిమంగ గ్రామాభివృద్ధి కై విశేషంగా శ్రమిస్తూ అనతి కాలంలోనే మండలంలో గుర్తింపు పొందారు. స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు సహకారంతో జీలకుంట గ్రామంలో ఒక్కొక్క అభివృద్ధి కార్యక్రమాన్ని చేపడుతూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ఇటీవల గ్రామంలో రైతులు తమ పంట పొలాల్లోకి వెళ్లడానికి ఇబ్బందులు పడితే ఎమ్మెల్యే సహకారంతో రెండున్నర కోట్ల రూపాయల ఖర్చుతో బీటీ రోడ్డు నిర్మాణం గావించారు. ఇప్పుడు గ్రామంలోని చెరువు కట్టమీద 9.5 మీటర్ల ఎత్తు గల 22 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ వెలుగుల కోసం పనులు జరుగుతున్నాయి. ప్రభుత్వ విప్, పెద్ద పల్లి ఎమ్మెల్యే విజయరమణారావు చొరవతో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో సర్పంచ్ మాట్లాడి నాలుగు లక్షల రూపాయల వ్యయం తో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ లైన్ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ రాగిడిమంగ మాట్లాడుతూ.. గ్రామంలోని మహిళలు సద్దుల బతుకమ్మ రోజున బతుకమ్మల నిమజ్జనం జరుపుకోవడానికి వీలుగా చెరువు కట్ట సుందరీకరణలో భాగంగా ఈ విద్యుత్తు సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళా సర్పంచ్‌గా తనకు లభించిన అవకాశాన్ని ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

జీలకుంట గ్రామాభివృద్ధికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు మరియు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు డీఈ వీర బ్రహ్మం, ఏడీ తౌటం రవీందర్, స్థానిక విద్యుత్ శాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియ జేశారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



- హసన్ పర్తి సి ఐ ఆకునూరి మహేందర్

**హసన్‌పర్తి,(జోర్దార్ ప్రతినిధి)**హసన్‌పర్తి మండలం అనంతసాగర్ గ్రామంలో మహిళా శక్తి సంఘాలు, స్వయం సహాయక బృందాల మహిళలకు హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ ఆధ్వర్యంలో బుధవారం సంఘమిత్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మహేందర్ మాట్లాడుతూ మహిళల భద్రత, సాధికారతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, లింకులను నమ్మి వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారాన్ని వెల్లడించవద్దనిసూచించారు.మహిళలపై వేధింపులు, గృహహింస వంటి సమస్యల నివారణలో సంఘమిత్ర బృందాలు కీలక పాత్ర పోషించాలని కోరారు. గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలు కనిపించినా, అత్యవసర సహాయం అవసరమైనా వెంటనే డయల్ 112 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు.మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకుని ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామంచ వెన్నెల దయాకర్ , సిఎ గడ్డం రజిత, వివో మెట్టుపల్లి రజిత,పోలీస్ సిబ్బంది,మహిళా సంఘాల ప్రతినిధులు, సంఘమిత్ర సభ్యులు,గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్‌పై దాడి చేసిన నలుగురు అరెస్ట్!

- సెల్‌ఫోన్ ధ్వంసం.. హత్య చేస్తామని బెదిరింపులు
- చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు: ఎస్సై తిరుపతి




**(వీణవంక, జోర్దార్ ప్రతినిధి)**విధి నిర్వహణలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్‌పై దాడి చేసి, సెల్‌ఫోన్ ధ్వంసం చేయడంతో పాటు హత్య చేస్తామని బెదిరించిన నలుగురు నిందితులను వీణవంక పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన అక్టోబర్ 2న నర్సింగాపూర్ గ్రామ ఎస్సీ కాలనీ సమీపంలో చోటుచేసుకుంది.

బ్లూకోల్ట్స్ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ గడ్డం అంజనేయులు బహిరంగంగా మద్యం సేవిస్తున్న నలుగురిని వీడియో తీసేందుకు ప్రయత్నించగా, వారు ఆయనతో వాగ్వాదానికి దిగి సెల్‌ఫోన్‌ను ధ్వంసం చేశారు. మోటార్‌సైకిల్ తాళం చెవిని లాక్కొని బెదిరింపులకు పాల్పడ్డారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు వల్భాపూర్‌కు చెందిన ఊకంటి వేణు, ఊకంటి రుత్విక్, నర్సింగాపూర్‌కు చెందిన దాసారపు రామ్మోహన్, బోయిని అరవింద్‌లను అక్టోబర్ 14న అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు.

విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు ఆటంకం కలిగించినా,

దాడులకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆవుల తిరుపతి హెచ్చరించారు.

# అయిజలో కాంగ్రెస్‌కు షాక్

## ఏడుగురు కౌన్సిలర్ల రాజీనామా



**జోగులాంబ గద్వాల జిల్లా,(జోర్దార్ ప్రతినిధి)**అయిజ మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ ఏడుగురు కౌన్సిలర్లు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి వ్యవహారశైలికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. తమ రాజీనామా లేఖను పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కుపంపించారు.

రాజీనామా చేసిన వారిలో మాస్టర్ షేకావలి, మద్దిలేటి, తెలుగు రాధమ్మ, యుగ ంధర్, ఎస్. సంతోషమ్మ, ఫర్హీన్ తబస్సుం, సులోచనమ్మ ఉన్నారు.

# ఇక నుండి ప్రత్యక్షరాజకీయాల్లో పాల్గొంటా

## కే సి ఆర్ ను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా

- రేణికుంట్ల ప్రవీణ్.



**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:**కేసీఆర్ ను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా ఇక నుండి ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొంటానని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, మాజీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ,కమీషన్ సభ్యులు,మాజీ మంచిర్యాలజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్, రేణికుంట్ల ప్రవీణ్ అన్నారు.

బుధవారం బెల్లంపల్లిలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు, గత పది సంవత్సరాలుగా కేసీఆర్ మాటపై తనకు అప్పగించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యునిగా, పదవిలో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా పది సంవత్సరాలు పనిచేశానని, అందువల్లనే తాను ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనలేకపోయానని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీపై ఉన్న వ్యతిరేకతతో రానున్న రోజుల్లో కేసీఆర్ ముఖ్యమంత్రిగా బి అర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తన శక్తివంచన లేకుండా ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొంటానని తెలిపాడు.

విద్యార్థి దశలోనే ఆర్ ఎస్ యు లో పనిచేస్తూ, సింగరేణి కార్మికుల కోసం, కార్మికుల హక్కుల కోసం సికాసలో పని చేసి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ ఇచ్చిన పిలుపును అందుకొని తెలంగాణ ఉద్యమంలోకి వచ్చి, సింగరేణి కార్మికులను, ఆర్టీసీ కార్మికులను, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలను, ఉవ్వెత్తున ఉద్యమంలోకి తీసుకు వచ్చిన తాను, కేసీఆర్ కు అండదండలు అందిస్తూ వచ్చానని, చట్టసభల్లోకి వెళ్లే అవకాశం ఉన్నా, అధిష్టానం నిర్ణయం మేరకు పార్టీ అభ్యర్థి గెలుపుకోసం పనిచేశానని, అందులో భాగంగానే తనకు మంచిర్యాలజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులుగా, తనకు అవకాశం కల్పించారని,

వాటి పదవి కాలం ముగిసినందున ఇకనుండి ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనేందుకు సిద్ధమయ్యానని తెలిపారు.

2028లో కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు బలంగాకోరుకుంటున్నారని,

అందకే తాను ప్రత్యక్షంగా రాజకీయాల్లోకి వస్తున్నానని, ఇక నుండి ప్రజల్లోనే కలిసి తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రస్తుత టెక్నాలజీని ఉపయోగిస్తూ ప్రత్యేక వెబ్సైటును ఏర్పాటుచేసి ప్రజా సమస్యలను తీర్చడంలో ముందుంటానని వివరించారు.

విప్లవ ఉద్యమ కాలంలో ప్రజా సమస్యలను తీర్చానని,తెలంగాణ ఉద్యమంలో అన్నీ తానై ప్రజలతో మమేకమై తెలంగాణ రాష్టాన్ని సాధించామని,

బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు తాను ఇప్పటివరకు విధేయుడిగానే ఉన్నానని, రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ప్రకృతి ప్రేమకు ప్రతీక అని, సంప్రదాయాలను కాపాడుతూ ఐకమత్యంతో పండుగ జరుపుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, మెప్మా టీఎంసీ మల్లేశ్వరి,

సిఎల్ఆర్‌పి రమాదేవి, స్వరూప, టీఎల్ఎఫ్ఆర్‌పి అనూష, ఓబీలు, ఆర్‌పీలు, మున్సిపల్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల ఉద్యమానికి మద్దతు కోరిన ఓసీ జేఏసీ




**హైదరాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**అన్ని వర్గాల్లోని పేదలకు సమన్యాయం కల్పించేందుకు ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల సాధన ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరుతూ ఓసీ జేఏసీ నాయకులు బుధవారం ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి తమ విజ్ఞప్తిని తెలియజేశారు.

దీనిపై సానుకూలంగా స్పందించిన మందకృష్ణ మాదిగ, రిజర్వేషన్లలో క్రిమీలేయర్ విధానం ద్వారా అట్టడుగు వర్గాల పేదలకు న్యాయం జరగాలని అభిప్రాయపడినట్లు ఓసీ జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓసీ జేఏసీ జాతీయ చైర్మన్ నల్లా సంజీవరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ తాడిశెట్టి పశుపతి, రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్లు అప్పమ్మ రాంరెడ్డి, పైళ్ల హరినాథ్ రెడ్డి,దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# కుటుంబ వివాదం ఇంట్లోకి చొరబడి దాడి!

- భార్యాభర్తలపై కర్రలతో దాడి.. హత్య చేస్తామని బెదిరింపులు

**(వీణవంక, జోర్దార్ ప్రతినిధి)**కుటుంబ వివాదం నేపథ్యంలో ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి భార్యాభర్తలపై కర్రలతో దాడి చేసి గాయపరిచిన ఘటన వీణవంక మండలం కొర్కల్ గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై బాధితురాలు మహమ్మద్ అజీరా (40) ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 13న మహమ్మద్ అజరుద్దీన్, మహమ్మద్ అంకుస్, మహమ్మద్ మస్తానా, మహమ్మద్ కరిష్మా అనే నలుగురు వ్యక్తులు అజీరా ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి, ఆమె భర్తపై కర్రలతో దాడి చేయడంతో చేతికి రక్తగాయాలయ్యాయి. గొడవను ఆపేందుకు ప్రయత్నించిన అజీరాపై కూడా దాడి చేయడంతో చేతులు, భుజాలపై గాయాలయ్యాయి. అనంతరం ఆమెను హత్య చేస్తామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

గత కొంతకాలంగా ఇరువర్గాల మధ్య వివాదం కొనసాగుతుండగా, గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని పోలీసులు తెలిపారు.

బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి వెల్లడించారు.

# 56వ డివిజన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**హనుమకొండ, (జోర్దార్ ప్రతినిధి):**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ గోపాలపురంలో బి ఆర్ ఎస్ నాయకులు ఆరేపల్లి రాజు ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ సంబరాలు జరుపు కున్నారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్,56,55 డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ లు సిరంగి సునీల్ కుమార్,జక్కుల రజిత వెంకటేశ్వర్లు హాజరయ్యారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

సంప్రదాయ బద్ధంగా నిర్వహించిన వేడుకలతో గోపాలపురంలో పండుగ వాతావరణం నెలకొంది.

ఈకార్యక్రమంలో దుబ్బాక నటరాజ్, గూడెం రమేష్, బి ఆర్ ఎస్ నాయకులు, డివిజన్ మహిళలు తది తరులు పాల్గొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
గురువారం, అక్టోబర్ 15 2026



# వ్యవసాయ కమిషనరేట్‌లో 'డిజిటల్ నిరక్షరాస్యత'..?!

- 20 కంటే తక్కువ నమోదుల జాబితాలో తప్పుల తడకలు.. ఏఈఓల అభ్యంతరాలు
- రైతు గుర్తింపు కార్డుల నమోదులో క్షేత్రస్థాయిలో దూకుడు.. రిపోర్టుల్లోనే గందరగోళం!

**జోర్దార్ హైదరాబాద్ అగ్రికల్చర్ బ్యూరో చీఫ్ హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును వేగవంతం చేసేందుకు ప్రత్యేక శిబిరాలు, క్యాంపెయిన్లు కొనసాగుతున్నాయి. క్షేత్రస్థాయిలో ఏఈఓలు రైతులను కలుస్తూ రైతు వివరాల డిజిటల్ అనుసంధానం, రైతు గుర్తింపు కార్డుల నమోదులో నిమగ్నమవుతున్నారు. అయితే 20 కంటే తక్కువ రిజిస్ట్రేషన్లు చేసిన ఏఈఓల పేర్లతో రూపొందించిన జిల్లాల వారీ జాబితా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

**పేర్లు ఒకచోట.. పనిచేసేది మరోచోటా?**

జాబితాలో కొందరు ఏఈఓల పేర్లు, జిల్లా-మండల వివరాలు, ఉద్యోగ ఐడీలు, ఫోన్ నంబర్లు, రిజిస్ట్రేషన్ల సంఖ్యల్లో తేడాలు ఉన్నట్లు సిబ్బంది పేర్కొంటున్నారు. ఒక జిల్లాకు చెందిన అధికారిని మరో జిల్లాకు, ఒక మండలానికి చెందిన ఏఈఓను మరో మండలానికి చెందిన వ్యక్తిగా చూపించడంతో పాటు, తాము వాస్తవంగా చేసిన నమోదుల కంటే తక్కువ సంఖ్యలు జాబితాలో నమోదయ్యాయని పలువురు ఏఈఓలు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

**క్షేత్రంలో పని.. నివేదికల్లో తక్కువ లెక్కలు?**

ఒకవైపు ఏఈఓలు రైతుల వద్దకు వెళ్లి వివరాలను డిజిటల్‌గా నమోదు చేస్తూ లక్ష్యాల సాధనకు శ్రమిస్తుంటే.. మరోవైపు వారి పనితీరును ప్రతిబింబించాల్సిన అధికారిక నివేదికల్లోనే తేడాలు కనిపిస్తున్నాయనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. "పనిచేసినప్పటికీ తక్కువ నమోదులు చేసిన వారి జాబితాలో మా పేర్లు ఎలా వచ్చాయి?" అంటూ పలువురు ఏఈఓలు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది.

**తప్పుల డేటాపై పనితీరు అంచనా వద్దు**

ఫార్మర్ రిజిస్ట్రీ వంటి కీలక కార్యక్రమంలో ఏఈఓల పని పరిధి, నమోదుల సంఖ్య, సంబంధిత మండలం, ఉద్యోగ వివరాలను క్షుణ్ణంగా ధృవీకరించిన తర్వాతే నివేదికలు రూపొందించాల్సిన అవసరం ఉందని సిబ్బంది కోరుతున్నారు. తప్పుల డేటా ఆధారంగా పనితీరును అంచనా వేయడం వల్ల తమపై అనవసరమైన ఒత్తిడి, అపోహలు ఏర్పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతుల డేటాను డిజిటల్‌గా అనుసంధానం చేస్తున్న సమయంలో అధికారిక నివేదికల్లోనే ప్రాథమిక వివరాల్లో తప్పులు కనిపిస్తున్నాయన్న ఆరోపణలపై వ్యవసాయ కమిషనరేట్ ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను స్పష్టం చేయాలని క్షేత్రస్థాయి సిబ్బంది కోరుతున్నారు.

# శాంతినగర్‌లో భారీ చోరీ

## 30.7 తులాల బంగారం అపహరణ

**జోగుళాంబ గద్వాల జిల్లా,(జోర్దార్ ప్రతినిధి):** వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ ఇందిరా నగర్ కాలనీలో భారీ చోరీ జరిగింది. కాలనీకి చెందిన భాగ్యమ్మ, మాధవరావు దంపతులు ఓ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేసరికి దొంగతనం జరిగినట్లు గుర్తించారు. ఇంట్లో ఉన్న 30.7 తులాల బంగారం, 1.5 కిలోల వెండి, రూ.14 వేల నగదును గుర్తుతెలియని దొంగలు అపహరించినట్లు బాధితులు తెలిపారు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# న్యుమోనిక్ ప్లేగు అంటే ఏమిటి

## ప్లేగులో ఎన్ని రకాలు ఉన్నాయి..?



రష్యాలో న్యుమోనిక్ ప్లేగు వ్యాధి సోకినట్లు అనుమానిస్తున్న ఘటనతో మరోసారి ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాధిపై చర్చ మొదలైంది. అయితే, రష్యాలో నమోదైన ఘటనలో ప్లేగు నిర్ధారణ కాలేదు. ప్లేగు పరిశోధనా కేంద్రంలో పనిచేసిన ఓ మహిళ తీవ్ర న్యుమోనియాతో మరణించగా, ఆమెకు ప్లేగు బ్యాక్టీరియా సోకి ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే, ఆమె వృత్తిపరమైన పనికి సంబంధించిన సూక్ష్మజీవులు పరీక్షల్లో గుర్తించలేదని, మరణానికి కారణం తెలియని మూలం నుంచి వచ్చిన న్యుమోనియాగా అధికారులు పేర్కొన్నారు. యెర్సీనియా పెస్టిస్ అనే బ్యాక్టీరియా వల్ల ప్లేగు వ్యాధి వస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ఈ వ్యాధి ఇప్పటికీ కొన్ని దేశాల్లో కనిపిస్తోంది. 2019 నుంచి 2025 మధ్య నమోదైన కేసుల్లో అత్యధికం కాంగో ప్రజాస్వామ్య గణతంత్ర దేశం, మడగాస్కర్‌లోనే ఉన్నాయి.

**ఎన్ని రకాలు ఉన్నాయి..**

ప్లేగు వ్యాధిలో ప్రధానంగా మూడు రకాలున్నాయి. అవి బుబోనిక్ ప్లేగు, న్యుమోనిక్ ప్లేగు, సెప్టిసీమిక్ ప్లేగు. వీటిలో బుబోనిక్ ప్లేగు అత్యంత సాధారణమైనది. సోకిన ఈగ కుట్టడం ద్వారా బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించి శోషరస వ్యవస్థకు చేరుతుంది. దీంతో ముఖ్యంగా చంకలు, గజ్జలు, మెడ ప్రాంతాల్లోని శోషరస గ్రంథులు వాపునకు గురై తీవ్రమైన నొప్పి కలిగిస్తాయి. దీంతోపాటు జ్వరం, చలి, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, నీరసం, వికారం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. సాధారణంగా ఈ రకం ప్లేగు నేరుగా ఒకరి నుంచి మరొకరికి వ్యాపించదు. అయితే, సకాలంలో చికిత్స అందకపోతే బ్యాక్టీరియా రక్తంలోకి లేదా ఊపిరితిత్తుల్లోకి చేరి వ్యాధి మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంటుంది.

**న్యుమోనిక్ ప్లేగు అంటే..**

న్యుమోనిక్ ప్లేగు ఊపిరితిత్తులకు సోకుతుంది. ప్లేగు బ్యాక్టీరియా శరీరంలోని ఇతర భాగాల నుంచి ఊపిరితిత్తులకు వ్యాపించడం వల్ల లేదా ఈ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి, జంతువు నుంచి వెలువడే శ్వాస సంబంధిత తుంపర్లను పీల్చడం వల్ల ఇది సోకుతుంది. జ్వరం, తలనొప్పి, నీరసం, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీ నొప్పి, రక్తం లేదా నీటితో కూడిన కఫం వంటి లక్షణాలు వేగంగా కనిపిస్తాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, వ్యాధి సోకిన తర్వాత లక్షణాలు కనిపించడానికి పట్టే వ్యవధి కొన్ని సందర్భాల్లో 24 గంటలకే పరిమితం అవుతుంది. చికిత్స అందకపోతే లక్షణాలు ప్రారంభమైన 18 నుంచి 24 గంటల్లోనే ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంటుంది. దగ్గుతున్నప్పుడు వెలువడే పెద్ద శ్వాస తుంపర్ల ద్వారా ఈ వ్యాధి సమీపంలోని వ్యక్తులకు వ్యాపిస్తుంది. అయితే, ఇవి మీజిల్స్ వంటి అత్యంత వేగంగా వ్యాపించే వైరస్‌ల మాదిరిగా గాలిలో ఎక్కువసేపు తేలియాడవు. సాధారణంగా వ్యాధిగ్రస్తుడితో దగ్గరి సంబంధం ఉన్నవారికి సంక్రమించే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

**సెప్టిసీమిక్ ప్లేగు అంటే..**

సెప్టిసీమిక్ ప్లేగు అనేది బ్యాక్టీరియా రక్తప్రవాహంలోకి చేరి విస్తరించడం వల్ల వచ్చే తీవ్రమైన వ్యాధి. ఇది బుబోనిక్ ప్లేగు తదితర రకాల నుంచి కూడా అభివృద్ధి చెందుతోంది. జ్వరం, చలి, తీవ్రమైన నీరసం, కడుపునొప్పి, రక్తస్రావం, రక్తప్రసరణలో అంతరాయాలు వంటి లక్షణాలు కనిపిస్తాయి. పరిస్థితి విషమిస్తే శరీరంలోని అవయవాలు దెబ్బతినడంతోపాటు వేళ్లు, కాలి వేళ్లు, ముక్కు వంటి భాగాల్లోని కణజాలం నశించే ప్రమాదం ఉంటుంది. చికిత్స ఆలస్యమైతే ప్లేగు ప్రాణాంతకంగా మారుతుంది. అయితే, ప్రస్తుతం యాంటీబయాటిక్ మందులతో ఈ వ్యాధికి చికిత్స అందుబాటులో ఉంది. వ్యాధి ఉన్నట్లు అనుమానం వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించడం, అవసరమైన పరీక్షలు నిర్వహించడం, వ్యాధిగ్రస్తులను వేరుగా ఉంచడం, వారితో సన్నిహితంగా ఉన్నవారిని పర్యవేక్షించడం కీలకం.

రష్యాలో నమోదైన అనుమానిత ఘటనను నిర్ధారిత ప్లేగు కేసుగా భావించకూడదు. సకాలంలో గుర్తించి సరైన చికిత్స అందిస్తే వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చు.

అందువల్ల అపోహలకు తావివ్వకుండా, వ్యాధి వ్యాప్తి మార్గాలు, లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కలిగి ఉండడం అవసరం

# కూతురి ఖాతాలోకి ప్రభుత్వ పాఠశాల సొమ్ము!

- అశోక్‌నగర్‌లో ప్రధానోపాధ్యాయుడి అక్రమాల పర్వం
- సొంతవారి ఖాతాల్లోకి 60,500 స్కూల్ నిధులు, రెండు సంవత్సరాలనుండి పాఠశాల నిధులు కూడా స్వాహా నే?

**(వరంగల్: జోర్దర్ ప్రతినిధి):** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు పక్కదారి పడుతున్న వైనం వెలుగులోకి వచ్చింది. వరంగల్ జిల్లాలోని ఖానాపూర్ మండలం లోని ఒక వీరా పాఠశాలకు సంబంధించిన గ్రాంట్ల వ్యవహారంలో నిధుల గోల్ మాల్, విస్తుపోయే అంశాలు బయటపడ్డాయి.

**వివరాల్లోకి వెళ్తే...**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థుల సంక్షేమం, పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం విడుదల చేసే నిధులు కొందరు బాధ్యతాయుతమైన ఉపాధ్యాయుల స్వార్థానికి బలవుతున్నాయి. ఇతర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలవాల్సిన ఒక ప్రధానోపాధ్యాయుడిగా ఉన్న పాఠశాలలో నిధుల గోల్‌మాల్‌కు పాల్పడిన సంఘటన స్థానికంగా తీవ్ర దుమారం రేపుతోంది.

**రూ . వేల నిధులు కూతురి ఖాతాలోకి.. పి ఎఫ్ ఏం ఎస్ నిబంధనలు గాలికి!**

ఖానాపూర్ మండలం పరిధిలోని ఎంపీపీఎస్ అశోక్‌నగర్ పాఠశాలలో దాదాపు 90 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరి సంక్షేమం కొరకు కాంపోజిట్ స్కూల్ గ్రాంట్, స్పోర్ట్స్ గ్రాంట్, యూత్, ఎకో క్లబ్, బడిబాట, సేఫ్టీ సెక్యూరిటీ నిధులు తదితర పద్దుల కింద ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తోంది. నిబంధనల ప్రకారం కంపోజిటివ్ గ్రాంట్స్, స్పోర్ట్స్ గ్రాంట్ వంటివి పాఠశాల యాజమాన్య కమిటీ తీర్మానం, బిల్లులతో ఖర్చు చేయాలి. కానీ నేరుగా వ్యక్తిగత ఖాతాలోకి మళ్లించడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అయితే, ఈ నిధులను విద్యార్థుల ప్రయోజనాల కోసం , పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ నిబంధనలు ప్రకారం వెండార్ ఖాతాలోకి వేయాలి కాని నిబంధనలను తుంగలో తొక్కి ప్రధానోపాధ్యాయుడు గత రెండేళ్లుగా తన సొంత కూతురి ని వేండర్ గా చూపించి వారి బ్యాంక్ ఖాతాలోకి బదిలీ చేసి స్వాహా చేశారనే ఆరోపణలు ఆధారాలతో సహా బయటపడ్డాయి.

పాఠశాల పీఎఫ్ఎంఎస్ రికార్డులను పరిశీలిస్తే, విడతలవారీగా రూ. 10,000/-, రూ. 4,000/-, రూ. 3,000/- చొప్పున మొత్తం వేల రూపాయలను 'బెనిఫిషియరీ' పేరుతో తన కూతురి పేరిట నేరుగా జమ చేసినట్లు స్పష్టమవుతోంది. పాఠశాలలో కనీసం విద్యార్థులు, ఉపాధ్యాయులు కూర్చోవడానికి సరిపడా కుర్చీలు, మౌలిక వసతులు కల్పించలేని దుస్థితి నెలకొన్నప్పటికీ, నిధులు మాత్రం వ్యక్తిగత ఖాతాలకు మళ్లించడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది.

**ఉన్నతాధికారులు స్పందించాలి:**

ఓ ఉపాధ్యాయ సంఘానికి నాయకత్వం వహించి నీతులు బోధించాల్సిన వ్యక్తే ఇలాంటి అవినీతి చర్యలకు, నిధుల మళ్లింపునకు పాల్పడటం గర్హనీయమని స్థానికులు, తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల రికార్డులు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు, పి ఎఫ్ ఎమ్ ఎస్ పేమెంట్లను ఉన్నతాధికారులునిష్పక్షపాతంగా తనిఖీ చేసి, విద్యార్థుల సంక్షేమం కోసం వచ్చిన ప్రతి రూపాయికి లెక్క తేల్చాలని, ఈ వ్యవహారంపై జిల్లా విద్యా శాఖ అధికారి, సమగ్ర శిక్ష జిల్లా అధికారులు వెంటనే సదరు హెచ్‌ఎంపై కఠిన శాఖాపరమైన మరియు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు, విద్యావేతలు, విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు

# క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అధికారులకు వాహనాలు లేవు.

**రికార్డుల్లో మాత్రం ఉన్నట్లుగా చూపిస్తు కోట్లు రూపాయలు కొల్ల గొడుతున్న వ్యవసాయ శాఖ అధికారులు!**

**(జోర్దార్ హైదరాబాద్ అగ్రికల్చర్ బ్యూరో చీఫ్)**

ఎల్లో నంబర్ ప్లేట్ల వాహనాల పేరుతో వాహన భత్యాల దందా?
నిబంధనలు పాటించకుండా బిల్లులు.. ఏళ్లుగా కొనసాగుతున్న అక్రమ చెల్లింపులపై ఆరోపణలు
ఏటా కోట్ల ప్రజా ధనం వృథా...!!
ఏసీబీ, విజిలెన్స్, ఇంటెలిజెన్స్ అధికారులు దృష్టి సారించాలని రైతు సంఘాల డిమాండ్‌రూ.30 వేల వరకు వాహన భత్యాలు?

**అసలు వాహనాలు నడుస్తున్నాయా?**

రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ శాఖలో వాహన భత్యాల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. క్షేత్రస్థాయిలో వాహనాలు వినియోగించకపోయినా, రికార్డుల్లో మాత్రం వాహనాలు ఉన్నట్లుగా చూపిస్తూ భత్యాలు పొందుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నిబందనల ప్రకారం ఎల్లో నంబర్ ప్లేట్ (కమర్షియల్) వాహనాలను అధికారిక విధుల కోసం వినియోగించే సమయంలో సంబంధిత వాహనానికి అవసరమైన పత్రాలతో పాటు అర్హత కలిగిన డ్రైవర్, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, అవసరమైన బ్యాడ్జ్ ఉండాల్సి ఉంటుంది. అయితే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వాహన భత్యాల బిల్లుల విషయంలో ఈ నిబంధనలు ఎంతవరకు అమలవుతున్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**వాహనాలు లేకున్నా బిల్లులు?**

కొంతమంది ఉద్యోగులు తమ సొంత వాహనాలను వినియోగిస్తుండగా, మరికొందరి వద్ద సంబంధిత కమర్షియల్ వాహనాలు లేకపోయినా ద్విచక్ర వాహనాలు లేదా ప్రజా రవాణా ద్వారా విధులకు వెళ్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయినప్పటికీ అధికారిక రికార్డుల్లో మాత్రం వాహనాలను వినియోగించినట్లు చూపించి వాహన భత్యాలు పొందుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.వాహనాలు వాస్తవంగా క్షేత్రస్థాయిలో తిరిగాయా? ఎన్ని కిలోమీటర్లు ప్రయాణించాయి? ఏ గ్రామాలకు వెళ్లాయి? ఎవరెవరు డ్రైవర్లుగా పనిచేశారు? అనే అంశాలపై లాగ్‌బుక్స్, ప్రయాణ వివరాలు, బిల్లులు పరిశీలిస్తే వాస్తవ ఎబయటపడే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

**డ్రైవర్ల బ్యాడ్జ్, లైసెన్స్‌ల పేరుతో వ్యవహారం?**

వాహన భత్యాల బిల్లులు సమర్పించే సమయంలో కొందరు డ్రైవర్ల బ్యాడ్జ్, డ్రైవింగ్ లైసెన్స్ వివరాలను ఉపయోగించుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేసిన అనంతరం, వారికి కొంత మొత్తాన్ని మాత్రమే ఇచ్చి మిగిలిన మొత్తాన్ని ఇతరులు తీసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి.మరికొన్ని ప్రాంతాల్లో డ్రైవర్లకు చెల్లించాల్సిన మొత్తాలను వారికి ఇవ్వకుండా, నేరుగా ఇతరుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోకి మళ్లిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ విధానం గత కొన్నేళ్లుగా కొనసాగుతోందని పలువురు పేర్కొంటున్నారు.అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారిక విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాల్సిన అవసరం ఉంది.

**మూడు నెలల నుంచి ఏడాది వరకు భత్యాలు?**

అందుతున్న సమాచారం ప్రకారం మండల వ్యవసాయ అధికారులకు సుమారు మూడు నెలలకు, ఏడీఏలకు ఆరు నెలలకు, జిల్లా వ్యవసాయ అధికారులకు పన్నెండు నెలలకు వాహన భత్యాలు చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కో అధికారికి నెలకు సుమారు రూ.30,000 వరకు వాహన భత్యం అందుతున్నట్లు సమాచారం.అయితే ఈ మొత్తాలు, చెల్లింపు కాలవ్యవధి, అర్హతలు తదితర వివరాలను అధికారిక రికార్డుల ద్వారా ధృవీకరించాల్సి ఉంది. భత్యాలు పొందుతున్న అధికారుల వాహన వినియోగ వివరాలను పరిశీలిస్తే ప్రజాధనం ఏ మేరకు సక్రమంగా వినియోగించబడుతోందో స్పష్టమయ్యే అవకాశం ఉంది.

**రికార్డుల పరిశీలనకు డిమాండ్**

రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ శాఖలో వాహన భత్యాలకు సంబంధించిన బిల్లులు, వాహన రిజిస్ట్రేషన్ వివరాలు, కమర్షియల్ వాహన అనుమతులు, డ్రైవర్ బ్యాడ్జ్‌లు, డ్రైవింగ్ లైసెన్సులు, బ్యాంకు లావాదేవీలు, ప్రయాణ వివరాలు, లాగ్‌బుక్స్ తదితరాలను సమగ్రంగా పరిశీలించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.ప్రత్యేకంగా ఒకే డ్రైవర్ లేదా ఒకే వాహనం పేరుతో ఎన్ని ప్రాంతాల్లో, ఎంతమంది అధికారుల వాహన భత్యాల బిల్లులు సమర్పించబడ్డాయి? ఒకే బ్యాంకు ఖాతాలోకి అనేక చెల్లింపులు జరిగాయా? వాహనం వాస్తవంగా కమర్షియల్ వాహనంగా నమోదై ఉందా? వంటి అంశాలపై విచారణ జరపాలని వారు కోరుతున్నారు.

**ఏసీబీ, విజిలెన్స్, ఇంటెలిజెన్స్ దృష్టి సారించాలి**

వాహన భత్యాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం అవుతోందనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఏసీబీ, విజిలెన్స్, ఇంటెలిజెన్స్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రవ్యాప్తంగా రికార్డులను పరిశీలించాలని రైతు సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

వాహన భత్యాల చెల్లింపుల్లో అక్రమాలు జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.వాహనాలు క్షేత్రస్థాయిలో నడిచాయా? లేక కేవలం కాగితాలపైనే తిరిగాయా? అన్న ప్రశ్నకు సమగ్ర విచారణతోనే సమాధానం దొరకనుంది. ప్రజాధనంతో ముడిపడి ఉన్న ఈ వ్యవహారంపై ప్రభుత్వం పారదర్శకంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# భారత హెచ్‌పీవీ టీకాకు డబ్ల్యూహెచ్‌ఓ గుర్తింపు.. ఏయే వయస్సుల వారికి అంటే..

భారత్‌లో స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన హెచ్‌పీవీ టీకా సెర్వావాక్ కు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ముందస్తు అర్హత గుర్తింపు లభించింది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా తయారు చేస్తున్న ఈ టీకా, యునైటెడ్ నేషన్స్ సంస్థలు కొనుగోలు చేసేందుకు మార్గం సుగమం చేసింది. దేశంలో అభివృద్ధి చేసిన తొలి లింగభేదం లేని నాలుగు రకాల హెచ్‌పీవీ వైరస్‌లను లక్ష్యంగా చేసుకునే టీకాగా సెర్వావాక్ గుర్తింపు పొందింది. హెచ్‌పీవీ వైరస్ వల్ల వచ్చే వ్యాధులను నివారించడంలో ఈ టీకా కీలక పాత్ర పోషిస్తుంది.

**ఈ వయస్సుల వారు తీసుకోవచ్చు..**

సెర్వావాక్ టీకాను 9 నుంచి 26 ఏళ్ల వయస్సున్న బాలికలు, బాలురు తీసుకోవచ్చు. భారత ఔషధ నియంత్రణ సంస్థ ఇప్పటికే ఈ టీకా వినియోగానికి అనుమతి ఇచ్చింది. హెచ్‌పీవీ వైరస్‌లోని 6, 11, 16, 18 రకాలను లక్ష్యంగా చేసుకుని ఈ టీకా పనిచేస్తుంది. వీటిలో 16, 18 రకాల వైరస్‌లు మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తోపాటు ఇతర కొన్ని క్యాన్సర్లకు కారణమయ్యే అధిక ప్రమాదకర రకాలు. 6, 11 రకాల వైరస్‌లు జననాంగాలపై మొటిమలు ఏర్పడడానికి కారణమవుతాయి. ఈ టీకా ద్వారా మహిళల్లో గర్భాశయ ముఖద్వార, యోని, బాహ్య జననాంగాలు, మలద్వార క్యాన్సర్ల ముప్పును తగ్గించడంతోపాటు, పురుషుల్లో మలద్వార క్యాన్సర్, జననాంగాల మొటిమలను నివారించేందుకు సహాయపడుతుంది.




**వయస్సును బట్టి మారే డోస్..**

ఈ టీకా మోతాదులు వయస్సును బట్టి మారుతాయి. 9 నుంచి 14 ఏళ్ల వయస్సున్న వారికి రెండు మోతాదులు ఇవ్వాల్సి ఉంటుంది. మొదటి మోతాదు తీసుకున్న ఆరు నెలల తర్వాత రెండో మోతాదు ఇస్తారు. 15 నుంచి 26 ఏళ్ల వయసున్న వారికి మూడు మోతాదులు అవసరం. మొదటి మోతాదు తీసుకున్న రెండు నెలల తర్వాత రెండోది, ఆరు నెలల తర్వాత మూడోది ఇవ్వాల్సి ఉంటుంది. టీకా తీసుకునే ముందు వైద్యుల సలహా మేరకు సరైన మోతాదుల షెడ్యూల్‌ను అనుసరించడం అవసరం.

**పురుషుల ఆరోగ్యానికి కూడా..**

హెచ్‌పీవీ వైరస్ వల్ల వచ్చే వ్యాధులను నివారించేందుకు సెర్వావాక్ ఉపయోగపడడంతో, మహిళలతో పాటు పురుషుల ఆరోగ్య పరిరక్షణలోనూ దీనికి ప్రాధాన్యం ఉంది. ముఖ్యంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు కారణమయ్యే వైరస్ రకాల నుంచి రక్షణ కల్పించడంలో హెచ్‌పీవీ టీకాలు కీలకమైనవి. సెర్వావాక్‌కు ప్రపంచ ఆరోగ్య సంస్థ ముందస్తు అర్హత గుర్తింపు లభించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో ఈ టీకా అందుబాటును పెంచే అవకాశం ఏర్పడింది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాకు జీవసంబంధ ఉత్పత్తులు, టీకాల విభాగంలో లభించిన 32వ ప్రపంచ ఆరోగ్య సంస్థ ముందస్తు అర్హత గుర్తింపు ఇదని నిపుణులు తెలియజేస్తున్నారు

# అల్పాహార పథకం సూపర్ హిట్.. బడుల్లో 22 శాతం పెరిగిన హాజరు!

హైదరాబాద్:ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానస పుత్రికగా ప్రారంభమైన అల్పాహార పథకం అద్భుతమైన ఫలితాలనిస్తోంది. ఈ పథకం వల్ల విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా పెరగడమే కాకుండా, వారిలో ఆరోగ్యపరమైన మార్పులు కూడా కనిపిస్తున్నాయని ఓ స్వతంత్ర సర్వే స్పష్టం చేసింది. కొడంగల్ నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ పథకంపై 'థర్డ్ విజన్ రీసెర్చ్ అండ్ సర్వీసెస్' సంస్థ ఈ సర్వేను నిర్వహించింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు హరే కృష్ణ మూమెంట్ (హెచ్‌కేఎం) చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొడంగల్‌లోని సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా ఈ పథకం అమలవుతోంది. కొడంగల్‌తో పాటు కోస్గి, బొంరాసిపేట, దోమ, తాండూరు సహా పది మండలాల్లోని పాఠశాలల్లో 1,153 మంది విద్యార్థులు, 575 మంది తల్లిదండ్రులు, 176 మంది ఉపాధ్యాయుల నుంచి అభిప్రాయాలు సేకరించి ఈ నివేదికను రూపొందించారు. సర్వేలో తేలింది ఇదే..నివేదిక ప్రకారం, ఈ



పథకం ప్రారంభమయ్యాక 60 పాఠశాలల్లో ఏకంగా 1,525 మంది విద్యార్థులు కొత్తగా చేరారు. పాఠశాలల్లో అందిస్తున్న అల్పాహారాన్ని 99.9 శాతం విద్యార్థులు తింటుండగా, ఆకలితో అలమటించే వారి సంఖ్య 98.3 శాతం మేర తగ్గినట్లు తేలింది. గత విద్యా సంవత్సరంతో పోలిస్తే హాజరు శాతం సగటున 20 నుంచి 22 శాతం పెరిగింది. ఉపాధ్యాయులు సైతం పథకం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. 97.7 శాతం మంది సమయానికి అల్పాహారం అందుతోందని తెలిపారు. రుచి, నాణ్యతపై సానుకూల స్పందనవిద్యార్థుల్లో 92.7 శాతం మంది నాణ్యత బాగుందని చెప్పగా, 91.3 శాతం మంది రుచి బాగుందని కితాబిచ్చారు. మెనూలో బోండా-చట్నీ, దోశ-చట్నీలకు 95 శాతం పైగా విద్యార్థులు ఓటేశారు. అయితే, ఉప్మా-చట్నీకి కేవలం 75 శాతం మాత్రమే సానుకూల స్పందన లభించింది. మెనూలో వడను కూడా చేర్చాలని 29.2 శాతం మంది విద్యార్థులు కోరారు. నాణ్యతను మరింత మెరుగుపరచాలని కొందరు ఉపాధ్యాయులు సూచించారు. కొడంగల్‌లో విజయవంతమైన ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. డిసెంబరు 9న అన్ని కిచెన్‌లను ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఉదయం పూట ఆకలితో తరగతులకు వచ్చే అవస్థను తప్పించి, చదువుపై ఏకాగ్రత పెంచే ఈ పథకం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## బీఆర్ఎస్ హయాంలో రూ.8 లక్షల కోట్ల అప్పులు: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 14: బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల అవినీతిని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వివరించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. (బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. తొమ్మిది జిల్లాల్లో బీఆర్ఎస్ భూములు, హోటల్స్ అన్నీ బయట పెట్టారన్నారు. తమ వాయిస్ టాంపరింగ్ చేసి సోషల్ మీడియాలో బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో రూ.8 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు.
ఏనుగు ఎక్కి ప్రగతి భవన్‌కు వెళ్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఫాంహౌస్‌లో బందీ అయ్యారని ఎంపీ విమర్శించారు. 'నా పేరు మీద అసైన్డ్ భూములు ఉన్నా, 22ఏ జాబితాలో ఉన్నా, ఇల్లీగల్ భూములు ఉన్నా అక్కడికి మీరు వెళ్లండి. అక్కడే అధికారులను పిలిచి రాసి ఇచ్చేస్తా. తెలంగాణ సమాజానికి నన్ను విలన్‌గా చూపించాలని మాజీ ఐపీఎస్ ఆఫీసర్ మాట్లాడారు. అమెరికాలో 6 ఏళ్లు ఉండి ఫైవ్ స్టార్ హోటల్ కట్టుకున్నా అని కేటీఆర్ చెప్పారు. ఇంత తెలివి ఉన్న కేటీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని పాలిస్తే రూ.8 లక్షల కోట్ల అప్పు ఎలా అయింది' అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఆర్టిస్టుల డ్రామాలు బంద్ చేయాలంటూ ఎంపీ చామల కిరణ్ కుమార్ హితవుపలికారు.

## డ్యూటీ మార్చారని పగ పెంచుకున్న కానిస్టేబుల్ - తోటి సిబ్బందిపై తప్పుడు ఫిర్యాదులు చేస్తూ ప్రతీకారం!




రంగారెడ్డి జిల్లా :చేవెళ్ల జోన్‌లోని ఓ స్టేషన్‌లో జరుగుతున్న వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. సిబ్బందిపై కక్ష పెంచుకున్న ఓ అవినీతి కానిస్టేబుల్ స్టేషన్‌లో అందరికి సమస్యగా మారాడు. అందరిపై ఫిర్యాదులు చేస్తుండటంతో ఉన్నతాధికారులు పరిస్థితిని చక్కదిద్దే పనిలో పడ్డారు.గంజాయి కేసును రాజీ చేసే యత్నంచేవెళ్ల శివారు ప్రాంతంలో ఫామ్‌హౌస్‌లు అధికంగా ఉంటాయి. ఈ ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న ఈ కానిస్టేబుల్‌కు మొదటి నుంచే వసూళ్లకు పాల్పడిన చరిత్ర ఉంది. కొన్నాళ్లుగా బ్లూ కోల్ట్స్ విభాగంలో పనిచేస్తున్న సదరు కానిస్టేబుల్ అడ్డగోలుగా వసూళ్లకు పాల్పడినట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ఇటీవల గంజాయికి సంబంధించిన ఒక కేసును రాజీ చేయడానికి సైతం ఇతను ప్రయత్నించినట్లు అధికారులు గుర్తించారు.కొద్ది రోజుల కిందట ఒక ఫామ్‌హౌస్‌లో గొడవ జరుగుతోందని డయల్ 112కు అందడంతో సదరు కానిస్టేబుల్ అక్కడికి చేరుకున్నాడు. అక్కడ పార్టీ చేసుకుంటున్న వ్యక్తులు మత్తు పదార్థాలు వినియోగించినట్లు తేలింది. దీంతో ఈ విషయాన్ని పై అధికారులకు తెలియకుండా ఉండేందుకు నిందితులతో కేసు సెటిల్?మెంట్? కోసం బేరసారాలు జరిపాడు. స్టేషన్ అధికారులు విచారణ జరపగా అసలు వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో ఈ ఘటనను అధికారులు తీవ్రంగా పరిగణించి, అతణ్ని బ్లూ కోల్ట్స్ విధుల నుంచి తొలగించి ఠాణా అంతర్గత విధులకు బదిలీ చేశారు.

# రూల్స్ అంటే లెక్కే లేదు - 32 నెలల్లో ఏకంగా 3.77 కోట్ల ట్రాఫిక్ ఉల్లంఘనలు

హైదరాబాద్ :కొందరు ఏ శుభకార్యానికో వెళ్లొస్తుంటారు. మరికొందరు ఉపాధిరీత్యా బయటకు వస్తుంటారు. ఇలా ఏదో ఒక అవసరం కోసం రోజులో ఒక్కసారైన రోడ్డు ఎక్కాల్సి వస్తుంది. ఈ క్రమంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి ఒక్కోసారి క్షేమంగా తిరిగిరాని పరిస్థితులు నెలకొంటున్నాయి. దీనికి ప్రధాన కారణం ట్రాఫిక్ ఉల్లంఘనలు. దీంతో అనేక మంది ప్రాణాలు కోల్పుతున్నారు. శాశ్వతంగా వైకల్యం బారినపడుతున్నారు. ట్రాఫిక్? నిబంధనల ఉల్లంఘనలపై భారీగా కేసులు నమోదవుతున్నా చాలా మంది వాహనదారుల్లో కనీస మార్పు రావడం లేదు. తాజాగా వెలువడిన గణాంకాలే ఇందుకు సజీవ సాక్ష్యం.తెలంగాణ వ్యాప్తంగా 2024 నుంచి ఈ ఏడాది ఆగస్టు 15 వరకు అంటే కేవలం 32 నెలల కాలంలో ఏకంగా 3,77,56,997 ట్రాఫిక్ ఉల్లంఘనలు నమోదయ్యాయి. ఇందులో ఆందళనకర స్థాయిలో హెల్మెట్ లేని ప్రయాణానికి సంబంధించినవే 2.48 కోట్ల కేసులున్నాయి.మద్యం మత్తులో డ్రైవింగ్ చేయటం, రాంగ్ రూట్‌లో దూసుకెళ్లడం, హైస్పీడ్‌లో వెళ్లటం, హెల్మెట్ పెట్టుకోకపోవడం వంటివి ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. అవతలి వ్యక్తి సరిగ్గా వస్తున్నా కూడా వేరొకరి తప్పిదం వల్ల అనర్థాలు జరుగుతున్న ఘటనలు అనేకం




ఉన్నాయి. నిర్లక్ష్య డ్రైవింగ్‌తో రాష్ట్రంలో ప్రతి ఏడాది సగటున 7,500 మంది చనిపోతున్నారు. 32 వేల మందికి పైగా గాయపడుతున్నారు. ఈ జాబితాలో 48 శాతం మంది వాహనం నడుపుతూ గాయపడినవారైతే, మిగిలిన 52 శాతం మంది ఏ తప్పు చేయకపోయినా, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసినవారి కారణంగా బలైపోతున్నారు.ప్రాణాలకు ముప్పుగా ఈ ఐదు నిర్లక్ష్యాలుహెల్మెట్ లేకుండా వాహనం నడపడం : మొత్తం ఉల్లంఘనల్లో దాదాపు 65 శాతం హెల్మెట్ లేకుండా నడిపిన కేసులే ఉన్నాయి. ఏవైనా అనుకోని ప్రమాదాల్లో తలకు గాయం కాకుండా హెల్మెట్ కాపాడగలదని తెలిసినా, అంతే నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారు. తప్పుడు మార్గంలో వాహనం నడపడం : ఇటువంటి ఉల్లంఘనలు 42.1 లక్షలకు పైగా నమోదయ్యాయి. కేవలం కొద్ది ప్రయాణ దూరాన్ని తగ్గించుకోవడం కోసం వాహనదారులు మృత్యువును కొనితెచ్చుకుంటారు.అతివేగం : అతివేగానికి సంబంధించిన కేసులు 25.2 లక్షలకు పైగా నమోదయ్యాయి. వేగం పెరిగేకొద్దీ వాహనాన్ని నియంత్రించలే కపోవడం లేదా ఆపలేకపోవడం వారి జీవితాలకు ముగింపును తెచ్చిపెడుతోంది.మద్యం సేవించి వాహనం నడపడం : మద్యం సేవించి వాహనం నడిపిన కేసులు 8,93,000కు పైగా నమోదయ్యాయి. మత్తులో డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలు కోల్పోతున్నారు. రోడ్లమీదున్నవారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారు.మొబైల్ ఫోన్ వాడకం : వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ వాడిన కేసులు 7,25,000కు పైగా ఉన్నాయి.చిన్నపిల్లలు తల్లితండ్రులను కోల్పోవడం వంటి విషాదాలకు కారణం అవుతాయి. దీంతోపాటు మైనర్ల డ్రైవింగ్ కూడా అనేక ప్రమాదాలకు కారణం అవుతోంది. అధికారులు హెచ్చరిస్తున్నా, అవగాహన కల్పిస్తున్నా ఈ పరిస్థితుల్లో మార్పులు రావడం లేదు.

# ఏసీబీకి చిక్కిన తహసీల్దార్, సర్వేయర్ల ఆస్తులపై ఆరా - కందుకూరులో 10 ఎకరాల భూమి

రంగారెడ్డి జిల్లా :అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఓ వ్యక్తి తనకున్న 10 ఎకరాల్లో లేఅవుట్ వేసేందుకు అనుమతి కోసం హెచ్ఎండీఏకు దరఖాస్తు పెట్టుకున్నాడు. అందుకు ఆ భూమిని జాయింట్ సర్వే చేసి దానికి సంబంధించి పూర్తి వివరాలను హెచ్ఎండీఏ సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. ఇందులో స్థానిక రెవెన్యూ అధికారుల పాత్ర అత్యంత కీలకంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ఎమ్మార్వో సుదర్శన్‌రెడ్డితో కలిసి సర్వేయర్ శ్రీనివాసులు రూ.30 లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. చివరికి రూ.20 లక్షలకు ఒప్పందం కుదుర్చుకొని డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీకి పట్టుబడ్డారు.హెచ్ఎండీఏ పరిధిలో లేఅవుట్ల అనుమతుల పేరుతో కొందరు అధికారులు ఇష్టారీతిన కాసులు దండుకుంటున్నారు. ప్లానింగ్ డిపార్ట్?మెంట్ నుంచి రెవెన్యూ విభాగం వరకు లంచం ఇవ్వనిదే, ఏ



పనికి సంబంధించిన ఫైలు కదలదనేది అందరికీ బహిరంగ రహస్యమే. లేఅవుట్ కోసం అప్లై చేసుకుంటే తొలుత ఈ ఫైలు స్థానిక రెవెన్యూ విభాగానికి వెళుతుంది. అక్కడ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కలిసి జాయింట్ సర్వే చేసి సదరు భూమిలో ఎలాంటి వివాదాలు లేవని, నాలా కన్వర్షన్ జరిగినట్లు నిర్ధారించుకొని ఆ విషయాన్ని హెచ్ఎండీఏ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఆ తర్వాత అధికారుల పరిశీలనకు వెళుతుంది. అవినీతే ప్రధాన పా తహెచ్ఎండీఏలో మరోసారి ఇదే ఫైల్‌ను అదే రెవెన్యూ అధికారులు పరిశీలించి, బీఫైల్ క్లియరెన్స్ చేయాల్సిన పని ఉంటుంది. ఇక్కడి నుంచి ప్లానింగ్ అధికారికి, అక్కడి నుంచి నేరుగా డైరెక్టర్‌కు తర్వాత హెచ్?ఎండీఏ కమిషనర్‌కు చేరుతుంది. ఈ మొత్తం తతంగంలో మొదటి నుంచి అవినీతే ప్రధాన పాత్ర పోషిస్తుంది. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఎన్‌వోసీల పేరుతో భారీగా అవినీతికి పాల్పడుతున్నారు. తాజాగా అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి రూ.లక్షల్లో వసూళ్లకు పాల్పడుతుండటంతో అవినీతి నిరోధక శాఖ అధికారుల దృష్టికి వచ్చింది.వీఆర్‌వో స్థాయి నుంచి తహసీల్దార్‌గా తన ఉద్యోగ ప్రస్థానాన్ని మొదలు పెట్టిన సుదర్శన్ రెడ్డి అబ్దుల్లాపూర్?మెట్ ప్రాంతంలో చాలామందితో మంచి సంబంధాలు ఉన్నట్లు సమాచారం. వారిని తన బినామీలుగా మార్చుకొని భారీ ఎత్తున అక్రమ సంపాదనకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఇక సర్వేయర్ శ్రీనివాసులు అవినీతికి మొదలు చివర అనేదే లేకుండా పోయింది. ఇంటి నుంచి సర్వే చేసేందుకు వెళ్లాలంటే ఆయా వ్యక్తులు కచ్చితంగా కారు పంపాల్సిందే. సర్వే తర్వాత విందు భోజనం అనంతరం అన్ని రకాల సౌకర్యాలు అడిగినంత ముడుపులు సమర్పించుకోవాలి.వ్యవహారంపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. మూడు శాఖల అధికారులు మండల పరిధిలోని పసుమాముల, పెద్దఅంబర్‌పేట్ తదితర గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలించారని తెలుస్తోంది.

## తెల్ల 'బంగారం'.. జమ్మికుంట మార్కెట్‌లో క్వింటాల్ రూ.9,200



జమ్మికుంట(కరీంనగర్): పత్తి రైతులకు ఈ ఏడాది ధరలు ఊరటనిస్తున్నాయి. సీజన్ ప్రారంభంలోనే మద్దతు ధరను మించి లభిస్తుండ డంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం క్వింటాల్ పత్తికి గరిష్ఠంగా 9,200 రూపాయల ధర పలికింది. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో గత సీజన్‌లో సీసీఐ క్వింటాల్‌కు 8,110 మద్దతు ధర చొప్పున 10,666 మంది రైతుల నుంచి 1,45,057 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసింది. ఇదే సమయంలో ప్రైవేటు వ్యాపారులు 1,18,638 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. ఈ ఏడాది పత్తికి ప్రభుత్వం క్వింటాల్‌కు 8,667 రూపా యలు మద్దతు ధర నిర్ణయించగా, మార్కెట్‌లో అంతకుమించి ధరలు పలుకుతున్నాయి.సెప్టెంబరు23 నుంచి కొత్త పత్తి మార్కెట్‌కు రావడం ప్రారంభమైంది. తొలి రోజుల్లో క్వింటాల్‌కు రూ.8600 వరకు ధర పలకగా.. రోజులు గడుస్తున్న కొద్దీ పత్తి నాణ్యత పెరగడం, వ్యాపారుల మధ్య పోటీ నెలకొనడంతో ధరలు క్రమంగా పెరుగుతున్నాయి.ఈ సీజన్‌లో మార్కెట్‌కు ఇప్పటివరకు 2,500 క్వింటాళ్ల పత్తి వ చ్చింది. మంగళవారం జమ్మికుంట వ్యవ సాయ మార్కెట్‌కు సుమారు 150 వాహ నాల్లో 690 క్వింటాళ్ల పత్తి రాగా, గరిష్ఠ ధర 9,200, మోడల్ ధర 8,900, కనిష్ట ధర ఎనిమిది వేల రూపాయలు లభించింది.

## ఉపాధి కల్పనే ధ్యేయంగా అడుగులు - 5,341 సంస్థల స్థాపనకు ప్రభుత్వం ఆమోదం

హైదరాబాద్: రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగానే పారిశ్రామిక విస్తరణపై దృష్టిసారించింది. రాజధానిలోనే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాలకు సైతం పరిశ్రమలు విస్తరించే దిశగా అడుగులు వేస్తోంది. గడిచిన 26 నెలల సమయంలోనే రాష్ట్రంలో 5,341 సూక్ష్మ మధ్య, భారీ పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. వీటి ద్వారా రాష్ట్రానికి రూ.38,341.93 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసింది. దీంతో తెలంగాణలో 1,31,083 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.పెట్టుబడుల విస్తరణపై దృష్టిరా ష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులు మారుతున్నట్లు తెలుస్తోంది. ఎక్కువ పెట్టుబడులు అవసరమయ్యే రంగాల్లో కార్యకలాపాలు విస్తరించడం, పరిశ్రమల సంఖ్య కంటే వాటిలో పెట్టుబడుల విలువ అధికంగా ఉండేలా చూడటం వంటివి రాష్ట్ర పారిశ్రామిక రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులకు సంకేతంగా ప్రభుత్వం భావిస్తోంది. పెట్టుబడుల అభివృద్ధి విధానాలపై పరిశ్రమల శాఖ తాజాగా ప్రభుత్వానికి నివేదించింది.



# హైదరాబాద్ నీటి సరఫరాపై సీఎస్ సమీక్ష.. కీలక ఆదేశాలు

హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావంతో జలాశయాల్లో నీటి మట్టాలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో, హైదరాబాద్ మహానగరానికి నిరంతరాయంగా తాగునీటిని సరఫరా చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ అంశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. జలాశయాల్లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నప్పటికీ, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరానికి ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్, మంజీరా, కృష్ణా, గోదావరి నుంచి సుమారు 560 ఎంజీడీల నీరు అందుతోంది. దీనికి అదనంగా మరో 60 ఎంజీడీల నీటిని సమీకరించేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా కృష్ణా నది నుంచి 15 ఎంజీడీలు, మిషన్ భగీరథ ద్వారా 40 ఎంజీడీలు, ఉస్మాన్



సాగర్, హిమాయత్ సాగర్‌ల నుంచి 5 ఎంజీడీల అదనపు నీటిని తరలించనున్నారు. మల్లన్నసాగర్‌లో ప్రస్తుతం 5 టీఎంసీల నీరు అందుబాటులో ఉండగా, నవంబర్ నాటికి పైప్‌లైన్ పనులు పూర్తయితే మరో 20 ఎంజీడీల నీరు లభించనుందని అధికారులు వెల్లడించారు.గత రెండు మూడు నెలలుగా భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోవడంతో నీటి ట్యాంకర్లకు డిమాండ్ పెరిగిందని అధికారులు సీఎస్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్‌లలోని మురుగునీటి శుద్ధి ప్లాంట్లను పూర్తి సామర్థ్యంతో నిర్వహించాలని సీఎస్ సూచించారు. శుద్ధి చేసిన నీటిని తోటపని, వాహనాల శుభ్రత వంటి ఇతర అవసరాలకు వినియోగిం చుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి 'గ్రీన్ ట్యాంకర్ల' ద్వారా ప్రత్యేకంగా శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయనున్నట్లు తెలిపారు. తాగునీటిని ఇతర అవసరాలకు వృథా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.మంజీరా, సింగూర్ జలాశయాలపై ఆధారపడిన మెదక్, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లోనూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వివరించారు. నీటి పొదుపుపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు సినీ ప్రముఖులతో కలిసి 60 రోజుల పాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సంజయ్ జాజు తెలిపారు. ప్రతి నీటి చుక్కనూ అమూల్యమైనదిగా భావించి, నీటి పొదుపులో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఒకేసారి ఇద్దరు.. ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా మనోళ్లు..




భారత క్రికెట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మంగళవారం ఐసీసీ పురుషుల 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డును ఐదోసారి గెలుచుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసినందుకు అతడికి ఈ పురస్కారం దక్కింది. మరోవైపు భారత మహిళా జట్టు ఓపెనర్ షెఫాలీ వర్మ (రాష్ట్రుఝుఝుశ్రీఱ ఎవతీఝు) ఆసియా కప్, ఆసియా క్రీడల్లో అదరగొట్టిన ప్రదర్శనకు ఐసీసీ మహిళల 'ప్లేయర్ ఆఫ్ ది మంత్'గా ఎంపికైంది. ఈ అవార్డును ఐదుసార్లు గెలుచుకున్న వెస్టిండీస్ కెప్టెన్ హేలీ మాథ్యూస్ సరసన గిల్ నిలిచాడు. 27 ఏళ్ల గిల్ గతంలో 2023 జనవరి, సెప్టెంబర్ నెలల్లో, 2025 ఫిబ్రవరి, జూలై నెలల్లో ఈ అవార్డును అందుకున్నాడు. వెస్టిండీస్‌తో తిరువనంతపురంలో జరిగిన తొలి వన్డేలో గిల్ అద్భుతమైన 110 పరుగులు చేశాడు. ఆ తర్వాత జరిగిన మ్యాచ్‌లో కేవలం 133 బంతుల్లోనే 223 పరుగులతో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. వన్డే క్రికెట్ చరిత్రలో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీని నమోదు చేశాడు. గిల్ ఇన్నింగ్స్ సాయంతో భారత్ 406 పరుగుల భారీ లక్ష్యాన్ని ఎనిమిది వికెట్ల తేడాతో ఛేదించింది. ఇంకా 39 బంతులు మిగిలి ఉండగానే టీమిండియా విజయాన్ని అందుకుంది. "ఆ పరుగులు సాధించడం ఎంతో సంతృప్తి నిచ్చింది. సొంత అభిమానుల సమక్షంలో విజయవంతమైన ఛేజింగ్‌లో భాగం కావడం మరింత ప్రత్యేకం. వారి మద్దతు మాకు ఎప్పుడూ అదనపు ఉత్సాహాన్ని ఇస్తుంది" అని గిల్ చెప్పాడు. "వన్డే క్రికెట్ వేగం గణనీయంగా పెరిగింది. పరిస్థితులను త్వరగా అంచనా వేసుకోవాలి. పిచ్ పరిస్థితులు, ఛేదించాల్సిన లక్ష్యానికి అనుగుణంగా వెంటనే ఆటను మార్చుకోవాలి" అని గిల్ వివరించాడు.

# గ్రామాలకు శాటిలైట్ కనెక్టివిటీ.. జియో మరో చారిత్రాత్మక నిర్ణయం.




జియో మరో సంచలన నిర్ణయానికి నాంది పలికింది. భూమిపై మొబైల్ నెట్‌వర్క్‌లు, ఫైబర్ రంగంలో దూసకెళ్తున్న జియో.. ఇప్పుడు ఏకంగా అంతరిక్షంపై కన్నేసింది. దాదాపు 1,600 శాటిలైట్లతో కూడిన ప్రతిపాదిత కాన్‌స్టెలేషన్‌తో పాటు భారత్‌లో 23 గ్రౌండ్ స్టేషన్లను ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తోంది. భౌగోళికంగా టెరెస్ట్రియల్ నెట్‌వర్క్‌లను ఏర్పాటు చేయడం, కష్టమైన ప్రాంతాలకు కూడా కనెక్టివిటీ విస్తరించడమే లక్ష్యంగా పనిచేస్తోన్నట్లు జియో తెలిపింది. ఢిల్లీలో జరుగుతున్న ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) 2026లో శాటిలైట్ కనెక్టివిటీ విజన్ గురించి ప్రకటన జారీ చేసింది. 'సావరిన్ శాటిలైట్ కనెక్టివిటీ'గా దీనిని చెబుతుండగా.. ఇందులో సుమారు 1,600లో ఎర్త్ ఆర్బిట్ (రాజుూ) శాటిలైట్లతో కూడిన ప్రతిపాదిత కాన్‌స్టెలేషన్‌ను సమావేశంలో ఆవిష్కరించారు. డిజైన్, ఇంజినీరింగ్, ఇంటిగ్రేషన్, టెస్టింగ్ నుంచి లాంచ్, డిప్లాయ్‌మెంట్, ఆపరేషన్స్ వరకు భారత్‌లోనే నియంత్రణ ఉండేలా వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ ప్రణాళికలో భాగంగా జియో 23 ప్రతిపాదిత గ్రౌండ్ స్టేషన్లు కీలక పాత్ర పోషించనున్నాయని చెప్పవచ్చు. ఇందులో భాగంగా శాటిలైట్ నెట్‌వర్క్‌ను భారత భూభాగంలోని టెరెస్ట్రియల్ మౌలిక వసతులతో అనుసంధానించనున్నారు. శాటిలైట్ నెట్‌వర్క్‌ను ఇప్పటికే కలిగి ఉన్న టెరెస్ట్రియల్ నెట్‌వర్క్‌తో అనుసంధానించే ప్రణాళిక కూడా జియో చేస్తోంది. భారత భూభాగం, సముద్ర ప్రాంతాలకు 100 శాతం కవరేజ్, 6 లక్షలకు పైగా గ్రామాలకు కనెక్టివిటీ అందించే విజన్‌ను ఈ ప్రదర్శనలో చూపించారు. మారుమూల గ్రామాలు, ద్వీప ప్రాంతాలు, సరిహద్దు ఔట్‌పోస్టులు ప్రధాన దృష్టి ప్రాంతాలుగా ఉండగా.. ఎంటర్‌ప్రైజ్ కనెక్టివిటీ, రిమోట్ సైట్లు, ఏవియేషన్, మారిటైమ్, ప్రభుత్వ రంగం, రక్షణ, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో కూడా ఈ టెక్నాలజీని వినియోగించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డైరెక్ట్-టు-డివైస్ (ఐ2ఐ) కాలింగ్ సదుపాయాన్ని కూడా కల్పించే లక్ష్యం పెట్టుకున్నారు.
ఈ ఏడాది ఇండియా మొబైల్ కాంగ్రెస్ థీమ్ 'స్కేల్ విత్‌ఔట్ బౌండరీస్'గా నిర్ణయించారు. గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐఎంసీ 10వ ఎడిషన్‌ను ప్రారంభించారు. సాంకేతికత, కనెక్టివిటీని సంప్రదాయ పరిమితులను దాటి విస్తరించాలన్న ఆలోచనను ఈ థీమ్ ప్రతిబింబిస్తోంది. టవర్లు, ఫైబర్ నెట్‌వర్క్‌ల పరిమితులను దాటి అంతరిక్ష ఆధారిత మౌలిక వసతుల ద్వారా కనెక్టివిటీని విస్తరించే జియో శాటిలైట్ ప్రణాళిక దీనికి ఒక సాంకేతిక ఉదాహరణగా నిలుస్తోంది. కాగా ప్రస్తుతం

# 12 రోజుల్లో 1.5 కోట్ల అప్లికేషన్లు.. వరల్డ్‌కప్ టికెట్ల కోసం ఎగబడుతున్న ఫ్యాన్స్..




క్రికెట్ ప్రేమికులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఐసీసీ మెన్స్ వన్డే ప్రపంచకప్ 2027 టికెట్లకు ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ లభిస్తోంది. వచ్చే ఏడాది అక్టోబర్ 2న ప్రారంభం కానున్న ఈ మెగా టోర్నమెంట్‌కు సంబంధించి టికెట్ బ్యాలెట్ ఓపెన్ చేసిన కేవలం 12 రోజుల్లోనే ఏకంగా 1.5 కోట్లకు పైగా అప్లికేషన్స్ వచ్చినట్లు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అధికారికంగా ధ్రువీకరించింది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న 14వ ఎడిషన్ వన్డే వరల్డ్‌కప్ పట్ల అభిమానుల్లో ఎంతటి ఉత్సాహం ఉందో ఈ దరఖాస్తుల వరద చాటిచెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా 142 దేశాల నుంచి దాదాపు 44.23 లక్షల మంది అభిమానులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, మొత్తం 1,50,83,752 టికెట్ అప్లికేషన్లు దాఖలైనట్లు ఐసీసీ వెల్లడించింది.

అసలేంటీ వరల్డ్‌కప్ టికెట్ బ్యాలెట్ విధానం?

అధిక డిమాండ్ ఉన్న మెగా మ్యాచ్‌లకు టికెట్ల అమ్మకాల్లో పారదర్శకత కోసం ఐసీసీ లాటరీ ఆధారిత బ్యాలెట్ విధానాన్ని అమలు చేస్తోంది. అభిమానులు తాము చూడాలనుకున్న నిర్దిష్ట మ్యాచ్‌లకు ఈ బ్యాలెట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కో వ్యక్తి ఒక మ్యాచ్‌కు ఒక్క బ్యాలెట్ ఎంట్రీ మాత్రమే వేయగలరు. అయితే టోర్నమెంట్‌లోని పలు వేర్వేరు మ్యాచ్‌లకు ఎంట్రీలు సమర్పించే వెసులుబాటు ఉంది. అందుబాటులో ఉన్న టికెట్ల సంఖ్య కంటే డిమాండ్ ఎక్కువ ఉన్న మ్యాచ్‌లకు రాండమైజ్డ్ బ్యాలెట్ పద్ధతి ద్వారా అర్హులను ఎంపిక చేస్తారు. ఎంపికైన దరఖాస్తుదారులకు ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందిస్తారు. ఆ లింక్ ఉపయోగించి వారు టికెట్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నవంబర్ 21, 2026 వరకు అందుబాటులో ఉంటుంది.

అక్టోబర్ 7న భారత్ తొలి సమరం.. ఆసీస్‌తో రీమ్యాచ్..

వచ్చే ఏడాది అక్టోబర్ 2న ప్రారంభమై నవంబర్ 21 వరకు జరిగే ఈ టోర్నీలో మొత్తం 12 జట్లు తలపడనున్నాయి. వీటిని ఆరు జట్ల చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ -ఎ: భారత్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, జింబాబ్వే, ఆఫ్ఘనిస్థాన్, క్వాలిఫైయర్ -ఎగ్రూప్ -- బి: దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లాండ్, శ్రీలంక, బంగ్లాదేశ్, క్వాలిఫైయర్- బిటీమిండియా తన ప్రపంచకప్ వేటను అక్టోబర్ 7న దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్ వేదికగా ప్రారంభించనుంది. తొలి మ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాతో తలపడనుండటం విశేషం. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ ఓటమికి బదులు తీర్చుకునేందుకు టీమిండియా బరిలోకి దిగుతుండటంతో ఈ పోరుపై సర్వత్రా భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే చిరకాల ప్రత్యర్థులైన భారత్-పాకిస్థాన్ మ్యాచ్

# బీఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్‌న్యూస్.. సరికొత్త అప్‌డేట్




మీ మొబైల్ ఫోన్ నెట్‌వర్క్ సరిగా లేకపోయినా, కాల్స్ తరచుగా కట్ అవుతున్నా, లేదా ఇంటర్నెట్ వేగం తక్కువగా ఉన్నా, ఇది కేవలం ఫోన్ వాడకంలోనే కాకుండా రోజువారీ పనులలో కూడా సమస్యగా మారవచ్చు. ఇటువంటి పరిస్థితిలో కంపెనీ తీసుకుంటున్న కొత్త ఏర్పాట్లు దూచీూ వినియోగదారులకు చాలా ముఖ్యమైనవి కావచ్చు. దూచీూ తన 4+ నెట్‌వర్క్‌ను విస్తరించి, 5+ వైపు అడుగులు వేయడానికి సన్నాహాలు చేస్తోంది. అంతేకాకుండా నెట్‌వర్క్ సమాచారం అందించడానికి, ఫిర్యాదులను నమోదు చేయడానికి, సైబర్‌సెక్యూరిటీని మెరుగుపరచడానికి కొత్త కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2026 సందర్భంగా బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ విస్తరణపై మాట్లాడారు. తమ టెలికమ్యూనికేషన్స్ సంస్థ అనేక వినియోగదారు, నెట్‌వర్క్-స్థాయి ప్లాట్‌ఫారమ్‌లను ప్రారంభిస్తూ, తదుపరి తరం మొబైల్ కనెక్టివిటీ వైపు వేగంగా పయనిస్తోందని పేర్కొన్నారు4+ నెట్‌వర్క్ తర్వాత 5+ కోసం సన్నాహాలు:బీఎస్ఎన్ఎల్ తన స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 4+ నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది. ఈ సంస్థ తన నెట్‌వర్క్ పరిధిని విస్తరించడం, టెలికాం సేవలను బలోపేతం చేయడంపై దృష్టి సారించింది. 5+ కోసం కూడా సన్నాహాలు జరుగుతున్నాయి. అయితే, ఈ సమాచారంలో 5+ సేవలను ప్రారంభించేందుకు ఎలాంటి ఖచ్చితమైన తేదీని వెల్లడించలేదు. అందువల్ల వినియోగదారులు ప్రస్తుతానికి 5+ ప్రారంభం కోసం వేచి చూడాల్సి ఉంటుంది. తన వాణి చాట్‌బాట్‌ను మెరుగుపరచడానికి కూడా కృషి చేస్తోంది. దీని ముఖ్య ఉద్దేశ్యం వినియోగదారులకు వారి ప్రాంతంలోని నెట్‌వర్క్ స్థితి గురించి సమాచారం అందించడం, వాయిస్ ద్వారా ఫిర్యాదులు చేయడానికి వీలు కల్పించడం. సులభంగా చెప్పాలంటే, నెట్‌వర్క్ సమస్యలను తెలియజేయడానికి వినియోగదారులు ఇకపై కేవలం టెక్స్ట్ మెసేజ్‌లపై మాత్రమే ఆధారపడాల్సిన అవసరం ఉండదు. అయితే ఈ ఫీచర్లు అప్‌గ్రేడ్ అవుతున్నాయి. అవి ప్రతి వినియోగదారునికి పూర్తిగా అందుబాటులో ఉన్నాయని భావించడం సరికాదు. నెట్‌వర్క్ పనితీరును పర్యవేక్షించడం, నివేదికలను అందించడం సమస్యలను గుర్తించడంలో సహాయపడతాయి. కానీ అవి త్వరిత పరిష్కారానికి హామీ ఇవ్వవు. నెట్‌వర్క్ భద్రతను మెరుగుపరచడానికి బీఎస్ఎన్ఎల్, సైబర్ సెక్యూరిటీ సంస్థ అయిన సప్తాంగ్ ల్యాబ్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ చొరవ, నెట్‌వర్క్ ట్రాఫిక్‌ను విశ్లేషించడానికి, అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడానికి ఏఐ (ూ×), మెషిన్ లెర్నింగ్‌ను ఉపయోగించుకుంటుంది. సైబర్ ముప్పులను గుర్తించి వేగంగా స్పందించడంలో సహాయపడటమే దీని లక్ష్యం. అయితే ఇటువంటి వ్యవస్థ అన్ని రకాల ఆన్‌లైన్ మోసాల నుండి పూర్తి రక్షణను తప్పనిసరిగా అందించదు.

# ఐపీఎల్ 2027లో ధోనీ ఆడతాడా




చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) సీఈవో కాశీ విశ్వనాథన్.. దిగ్గజ క్రికెటర్ ఎంఎస్ ధోనీ (మీా ఐష్త్రశీఅఱ) ఐపీఎల్ 2027లో ఆడే అవకాశాలపై స్పందించారు. గాయాల కారణంగా 2026 సీజన్ మొత్తానికి దూరమైన ధోనీ.. వచ్చే సీజన్‌లో సీఎస్కే తరపున తిరిగి బరిలోకి దిగుతాడనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. గత సీజన్‌లో ధోనీ ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోవడం సీఎస్కే ప్రదర్శనపై ప్రభావం చూపింది. దీంతో చెన్నై జట్టు ప్లేఆఫ్స్‌కు కూడా అర్హత సాధించలేకపోయింది. 45 ఏళ్ల వయసులో ఉన్న ధోనీ ఇకపై మరింత కాలం క్రికెట్ ఆడటం అంత సులభం కాదు. అయినప్పటికీ సీఎస్కే ఫ్రాంచైజీ తరపున మరో సీజన్ ఆడాలని ధోనీ నిర్ణయించుకుంటాడని కాశీ విశ్వనాథన్ ఆశిస్తున్నారు. ఖూా 2027లో ఆడటంపై నిర్ణయం ధోనీదే..

చెన్నైలో స్థానిక మీడియాతో మాట్లాడిన సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథన్.. ఐపీఎల్ 2027లో ధోనీ ఆడాలా? వద్దా? అనే నిర్ణయం పూర్తిగా అతడి వ్యక్తిగత నిర్ణయమేనని స్పష్టం చేశారు. ప్రతి ఏడాది మాదిరిగానే ధోనీ చెన్నైకి వచ్చినప్పుడు తన నిర్ణయాన్ని ఫ్రాంచైజీకి

# వినియోగదారులకు గుడ్‌న్యూస్.. కీలక నిర్ణయం




అక్టోబర్ 15, 2026న అమల్లోకి రావాల్సిన కొత్త ఖూ× మర్చంట్ డిస్కౌంట్ రేట్ (వీఐ=) నిబంధనలను దీపావళి తర్వాత వరకు వాయిదా వేశారు. ఈరోజు అక్టోబర్ 13న, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (చీూజ×) ఒక పత్రికా ప్రకటనను జారీ చేస్తూ, ప్రస్తుతానికి ఖూ×పై ఎలాంటి కొత్త ఛార్జీలు వర్తించవని స్పష్టం చేసింది. వాస్తవానికి, రూ.2,000 పైబడిన ఖూ× చెల్లింపులపై 0.4% మర్చంట్ డిస్కౌంట్ రేట్ (వీఐ=) విధించాల్సి ఉంది. ఇది ఈ వారం గురువారం నుండి అమల్లోకి రావాల్సి ఉండగా, ఇప్పుడు దీపావళి తర్వాత వరకు వాయిదా పడింది.
దేశంలోనే అతిపెద్ద డిజిటల్ చెల్లింపుల వేదిక అయిన యూపీఐని ఎన్‌పీసీఐ నిర్వహిస్తోంది. పండుగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, వ్యక్తి-వ్యాపారి (ూ2వీ) లావాదేవీలపై ఛార్జీలను నిలిపివేసినట్లు ఆ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్త తేదీని తర్వాత ప్రకటిస్తారు. దీపావళి తర్వాత, నవంబర్ రెండవ వారంలో కొత్త నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. పండుగ సీజన్‌లో భారీ ఉపశమనం లభించింది:వ్యాపార సంఘాల నుండి ఫిన్‌టెక్ కంపెనీల వరకు ఈ కొత్త ఛార్జీని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది పండుగ సీజన్‌లో అమ్మకాలపై నేరుగా ప్రభావం చూపుతుందని వారు వాదించారు. ప్రస్తుతం మార్కెట్ ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటోంది. పండుగ అమ్మకాల సమయంలో వ్యాపార ఖర్చులు పెరగవచ్చని ప్రభుత్వం కూడా ఆందోళన చెందింది. వ్యాపారులపై వీఐ= భారం పెరిగితే ఈ నష్టాన్ని సాధారణ వినియోగదారులు కూడా ఏదో ఒక రూపంలో భరించాల్సి వచ్చే అవకాశం ఉంది. వ్యాపారులు ఈ ఖర్చులను వినియోగదారుల నుండి వసూలు చేసుకుంటారు. ఈ ఆందోళనల దృష్ట్యా, యూపీఐ స్టీరింగ్ కమిటీ ప్రస్తుతం వెనక్కి తగ్గింది. ఎండిఆర్ అమలును జనవరి 2027 వరకు వాయిదా వేయాలన్న ప్రతిపాదనను ఎన్‌పిసిఐ కూడా పరిశీలిస్తోందని అక్టోబర్ 8న మనీకంట్రోల్ నివేదించింది. వీఐ= ఛార్జీ పూర్తి గణితాన్ని అర్థం చేసుకోండి:గత నెలలోనే రూ.2,000 దాటిన లావాదేవీలపై 0.4% వీఐ= వసూలు చేయాలని ఖూ× స్టీరింగ్ కమిటీ నిర్ణయించింది. దీని అర్థం, మీరు ఖూ× ద్వారా ఒక వ్యాపారికి రూ.2,000 చెల్లిస్తే, 0.4% రుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. రూ.10,000 చెల్లింపులకు, ఈ రుసుము రూ.40కి పెరుగుతుంది. డిజిటల్ చెల్లింపులను ప్రాసెస్ చేసినందుకు వ్యాపారుల నుండి ఈ రుసుమును వసూలు చేస్తారు. అక్టోబర్ 8న ఖూ× లావాదేవీలపై వీఐ= సమస్యను సంబంధిత వర్గాలు పరిష్కరిస్తాయని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ ఛార్జీని ఎప్పుడు అమలు చేయాలనే నిర్ణయాన్ని చెల్లింపుల వ్యవస్థకే వదిలివేశారు.

# రణబాలి తెలుగు సినిమా ఇండస్ట్రీ గర్వపడేలా ఉంటుంది..




రణబాలి గ్రాండ్ ప్రీ-రిలీజ్ ఈవెంట్ విజయ్ దేవరకొండ ప్రసంగంతో ఓ సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. పండగ వాతావరణంలో అక్టోబర్ 16న రణబాలి విడుదలవుతుందని, తెలుగు సినిమా ఇండస్ట్రీ గర్వపడేలా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. "వస్తుంది సింగనమల బొబ్బిలి రణబాలి. రా నీ యెక్క!" అంటూ సినిమాపై తనకున్న ఆత్మవిశ్వాసాన్ని చాటారు. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ విజన్‌ను విజయ్ దేవరకొండ ప్రత్యేకంగా ప్రశంసించారు. ట్యాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్ వంటి చిత్రాల తర్వాత ఒక పెద్ద, రూరల్ మాస్ పీరియడ్ ఫిలిం చేయాలని రాహుల్ కలలు కన్నారని వివరించారు. తన ఊరికి వెళ్లి, అక్కడ కథలు, జాతరలు, బుర్రకథలు, వీరుల చరిత్రలు తెలుసుకుంటున్నప్పుడు రాహుల్‌కు ఒక పెద్ద కాన్వాస్ లభించిందని చెప్పారు. అయితే, ఆ కాన్వాస్‌కు మన చరిత్రలో దాగివున్న ఒక అంకం గురించి తెలిసినప్పు డు, ఒక పర్పస్ లభించిందని, అది రణబాలి రూపంలోకి వచ్చిందని తెలిపారు. కేవలం పీరియడ్ యాక్షన్ ఫిలిం లేదా చారిత్రక సినిమా మాత్రమే కాకుండా, ఈ రెండు అంశాలను కలిపి ఒక బ్యూటిఫుల్ విధానంలో చెప్పడంలోనే రణబాలి ప్రత్యేకత ఉందని పేర్కొన్నారు. రాహుల్ కెరీర్ కోసం కాకుండా, ముఖ్యమైన కథలు చెప్పడానికి సినిమాలు చేస్తారని విజయ్ కొనియాడారు.విజయ్ దేవరకొండ తన ప్రసంగంలో ఒక ముఖ్యమైన సామాజిక సందేశాన్ని అందించారు. జీవితంలో చక్రంలా కొన్ని ప్యాటర్న్‌లు పునరావృతమవుతాయని చెబుతూ, సూపర్ ఎల్ నినో గురించి ప్రస్తావించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా దీని గురించి మాట్లాడారని గుర్తుచేస్తూ, కరువు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. 150 సంవత్సరాల క్రితం సంభవించిన సూపర్ ఎల్ నినో మద్రాస్ కరువుకు ప్రధాన కారణమని, బ్రిటిషర్లు చేసిన ఘోరాల వల్ల 80 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. మళ్ళీ ఆ ఎల్ నినో పునరావృతమవుతున్న నేపథ్యంలో, మనం జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. నీటిని, విద్యుత్‌ను, ఆహారాన్ని పొదుపుగా వాడాలని, ఏదీ వృథా చేయవద్దని కోరారు. రాబోయే ఒక సంవత్సరం పాటు మనం ఈ జాగ్రత్తలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు.తన కెరీర్ ప్రయాణాన్ని కూడా విజయ్ దేవరకొండ గుర్తుచేసుకున్నారు. ట్యాక్సీవాలా సమయంలో ఎదురైన సవాళ్లు, నోటా చిత్రం సరిగా ఆడకపోవడం, ఆ తర్వాత తను పడ్డ బాధ, "ఐ విల్ బీ బ్యాక్" అంటూ ఇచ్చిన హామీని ప్రస్తావించారు. అంటూ తన పట్టుదలను మరోసారి చాటారు. రణబాలితో దర్శకుడు రాహుల్ మళ్ళీ తనకు ఆ వేదికను కల్పిస్తున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతపురంలో రణబాలి విజయోత్సవ సభలో మళ్ళీ ఈ మాటలను గుర్తుచేస్తానని అన్నారు. నమ్మకం, చేసే పని పట్ల పూర్తి అంకితభావం ఈ రెండే మన చేతిలో ఉంటాయని, మిగిలినవి కలిసి రావాలని తెలిపారు.

# విజయ్ దేవరకొండతో కలిసి మళ్ళీ ప్రేమకథ చేయాలని ఉంది




మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రాబోతున్న భారీ పాన్ ఇండియా చిత్రం రణబాలి గ్రాండ్ ప్రీ-రిలీజ్ ఈవెంట్ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హీరోయిన్ రష్మిక మందన్న తన ప్రసంగంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఎన్నోసార్లు స్టేజ్ ఎక్కినా ప్రతిసారి గుండె దడ పెరుగుతుందని, అయితే అభిమానుల ప్రేమ తనను ముందుకు నడిపిస్తుందని రష్మిక తెలిపారు. జయమ్మ, రణబాలి లుక్‌లో అభిమానులు చేస్తున్న రీల్స్, పోస్ట్‌లు, కామెంట్‌లు, స్టోరీలను చూసి ఎంతగానో మురిసిపోయినట్లు రష్మిక పేర్కొన్నారు. "మీ రీల్స్ చూస్తుంటే నా సమయం తెలియకుండానే గడిచిపోతుంది. మీరు చాలా ముద్దుగా ఉన్నారు, ఐ లవ్ యూ ఆల్" అని అభిమానులను ఉద్దేశించి అన్నారు. రణబాలి సినిమా సెట్‌లో పని చేయడం గురించి రష్మిక మాట్లాడుతూ, "ఒక్కొక్క రోజు ఒక ఫోర్, ఫైవ్ డేస్ షెడ్యూల్ ఉంటుంది. మిగతా వాళ్ళు వన్, టూ మంత్స్ కంటిన్యూస్‌గా పని చేస్తుంటారు. నేను నాలుగైదు రోజులు వెళ్లి మళ్ళీ వస్తాను. నాకు సెట్‌కి వెళ్ళడానికి ఎంత భయమేస్తుందంటే, అందరూ ఎంత సీరియస్‌గా పని చేస్తుంటారు" అని తెలిపారు. విజయ్ దేవరకొండ నటన గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, "విజయ్ అయితే మీసాలు తిప్పుతూ ఆ పర్ఫార్మెన్స్ ఇస్తుంటే భయమేస్తుంది" అని అన్నారు. మొత్తం కాస్ట్, క్రూ అత్యంత కఠినమైన వాతావరణంలో, ఒత్తిడితో కూడిన పరిస్థితులలో పనిచేశారని, వారి కృషి వెలకట్టలేనిదని రష్మిక చెప్పుకొచ్చారు.రణబాలి చిత్ర బృందం ఎంత ప్రేమతో, అభిరుచితో ఈ చిత్రాన్ని నిర్మించిందో ఆమె వివరించారు. "నేను మొదటి ఆడియన్స్ అని మీకు చెబుతున్నాను. అక్టోబర్ 16న విడుదలవుతున్న రణబాలి చూస్తే మిమ్మల్ని ఇంకొక ప్రపంచంలోకి తీసుకెళ్లిపోతారు. అది నేను హామీ ఇస్తున్నాను" అని రష్మిక అన్నారు. తాను ఇంకా సినిమా చూడలేదని, అభిమానులతో పాటే మొదటి రోజు చూస్తానని తెలిపారు. టీమ్ మొత్తాన్ని చూస్తుంటే, వారు ఒక గాడ్ మోడ్లో పనిచేశారనిపిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. దర్శకుడు రాహుల్ సంకృత్యన్‌ను ఉద్దేశించి రష్మిక మాట్లాడుతూ, "నేను ఒక సినిమా చేయాలంటే అది నా కోసం దేవుడు రాసిపెట్టిన సినిమా అని నమ్ముతాను. చాలా సినిమాలు చేయాలని అనిపిస్తుంది కానీ డేట్స్ వర్క్ కావు, కాంప్లికేషన్స్ ఉంటాయి. కానీ ఈ సినిమా



# శ్రీకాంత్, ఊహల ప్రేమకథ ఎలా మొదలయ్యిందో తెలుసా..

నటుడు శ్రీకాంత్ మేక, తన వ్యక్తిగత జీవితం, సినీ ప్రస్థానంపై గతంలో ఓ ఇంటర్వ్యూలో అనేక ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ప్రేమ, పెళ్లి గురించి మాట్లాడుతూ, ప్రేమకు నిర్వచనం అండర్‌స్టాండింగ్ అని స్పష్టం చేశారు. కేవలం ఆకర్షణతో కూడిన ప్రేమ శాశ్వతం కాదని, నమ్మకం, పరస్పర అవగాహన బంధాన్ని బలపరుస్తాయని ఆయన వివరించారు. తన సతీమణి ఊహతో ప్రేమ వివాహం చేసుకోవడానికి గల కారణాలను పంచుకున్నారు. ఇద్దరూ కలిసి నాలుగు సినిమాలు చేయగా, ఊహ మెంటాలిటీ, ఆమె సాఫ్ట్ నేచర్ తనకు బాగా నచ్చాయని, తనలో కనిపించిన ఆ లక్షణాలే ఆమె పట్ల ప్రేమకు దారితీశాయని చెప్పారు. శ్రీకాంత్ తన వంటల అభిరుచి గురించి మాట్లాడారు. అప్పుడప్పుడు ఇంట్లో వంటగదిలోకి వెళుతారా అని అడగ్గా, ఇంట్లో కాదు కానీ, తన స్వగ్రామం కర్ణాటకలోని గంగావతిలో స్నేహితులతో కలిసి వంటలు చేస్తుంటానని తెలిపారు. అక్కడ తమకు ఒక హౌస్ ఉందని, స్నేహితులతో వెళ్లినప్పుడు బయట నుంచి తెప్పించుకోవడం కాకుండా, స్వయంగా వంట కార్యక్రమాలు పెట్టుకుంటామని చెప్పారు. పప్పుచారు, చికెన్ వంటివి కూడా వండుతానని, తన భార్య ఊహకు ఫోన్ చేసి వంట పద్ధతులు కనుక్కుంటానని సరదాగా వెల్లడించారు.తన సినీ కెరీర్ గురించి మాట్లాడుతూ, తనకు బాగా నచ్చిన దర్శకులలో కె. రాఘవేంద్ర రావు, కృష్ణవంశీ ముందుంటారని చెప్పారు. ఈవీవీ సత్యనారాయణ, కృష్ణారెడ్డి, విశ్వనాథ్ అందరూ ఇష్టమే అయినా, కృష్ణవంశీతో తనకు ఎక్కువ ఫ్రెండ్షిప్ ఉందని, "ఒరే ఒరే" అనుకునేంత చనువు

# లంగా ఓణీలో 'ఇరుముడి' పాప.



మాస్ మహారాజ రవితేజ నటించిన ఇరుముడి సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ స్టోరీకి అయ్యప్ప స్వామి నేపథ్యాన్ని జోడించి శివ నిర్వాణ ఈ సినిమాను తెరకెక్కించాడు. ఆగస్టు 21న థియేటర్లలో రిలీజైన ఇరుముడి సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద 200 కోట్ల మేర కలెక్షన్లు సాధించింది. ముఖ్యంగా రవితేజ కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా ఇరుముడి నిలిచింది. కాగా ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్ గా నటించింది. అలాగే రవితేజ కూతురి పాత్రలో బేబీ నక్షత్ర అద్భుతంగా నటించింది. సినిమాలో రవితేజ, నక్షత్ర మధ్య వచ్చే సన్నివేశాలు ఆడియెన్స్ ను బాగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా రవితేజ కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా ఇరుముడి నిలిచింది. కాగా ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్ గా నటించింది. అలాగే రవితేజ కూతురి పాత్రలో బేబీ నక్షత్ర అద్భుతంగా నటించింది. సినిమాలో రవితేజ, నక్షత్ర మధ్య వచ్చే సన్నివేశాలు ఆడియెన్స్ ను బాగా ఆకట్టుకున్నాయి కాగా ఇదే ఇరుముడి సినిమాలో మరో అమ్మాయి. కూడా అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది. గురు స్వామి సాయి కుమార్ కూతురు గాయత్రి పాత్రలో నటించిన అమ్మాయి తన క్యూట్ లుక్స్, యాక్టింగ్ తో అందరి ప్రశంసలు అందుకుంది. ఇరుముడి సినిమా తర్వాత ఈ అమ్మాయి క్రేజ్ అమాంతం పెరిగిపోయింది.కాగా ఇదే ఇరుముడి సినిమాలో మరో అమ్మాయి కూడా అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది. గురు స్వామి సాయి కుమార్ కూతురు గాయత్రి పాత్రలో నటించిన అమ్మాయి తన క్యూట్ లుక్స్, యాక్టింగ్ తో అందరి ప్రశంసలు అందుకుంది. ఇరుముడి సినిమా తర్వాత ఈ అమ్మాయి క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. ఈ అమ్మాయి అసలు పేరు సామ్. గతంలో చాలా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసింది. అయితే పెద్దగా గుర్తింపు తెచ్చుకోలేక పోయింది. సుహాస్ హీరోగా నటించిన ప్రసన్న వదనం, బాలకృష్ణ నటించిన యాక్షన్ ఎంటర్ టైనర్ డాకు మహారాజ్ సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసింది సామ్.ఈ అమ్మాయి అసలు పేరు సామ్. గతంలో చాలా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు

# సినిమాల్లో హీరోయిన్ అవ్వాలని వచ్చింది.



తెలుగు చిత్ర పరిశ్రమలోకి హీరోయిన్‌గా అడుగుపెట్టాలని కలలు కని, బుల్లితెరపై విలన్‌గా సంచలనం సృష్టిస్తున్న నటి గాయిత్రి సింహాద్రి. ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. విజయవాడకు చెందిన ఈ తెలుగమ్మాయి తన అద్భుతమైన నటనతోనే కాకుండా, గ్లామరస్ ఫోటోషూట్లతో కుర్రకారును ఎంతగానో ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఆమె షేర్ చేసిన గ్లామర్ పిక్స్ ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.సాధారణంగా టాలీవుడ్‌లో పెద్ద ఎత్తున పక్క రాష్ట్రాల నుంచి నటీమణులు దిగుమతి అవుతుంటారు. అయితే స్వతహాగా విజయవాడకు చెందిన గాయిత్రి సింహాద్రి మాత్రం సినిమాల్లో హీరోయిన్ కావాలనే లక్ష్యంతో ఇండస్ట్రీకి వచ్చారు. 'మ్యాడ్' వంటి చిత్రాలలో చిన్న పాత్రలు చేసినప్పటికీ, ఆమెకు అసలైన గుర్తింపు మాత్రం బుల్లితెర ద్వారానే లభించింది. తెలుగు ప్రేక్షకులను విపరీతంగా అలరించిన సూపర్ హిట్ సీరియల్ 'కార్తీక దీపం' సీక్వెల్ అయిన 'కార్తీక దీపం- ఇది నవ వసంతం' లో ఆమె కీలకమైన విలన్ 'జ్యోష్న' పాత్రను పోషిస్తున్నారు.సాధారణంగా టాలీవుడ్‌లో పెద్ద ఎత్తున పక్క రాష్ట్రాల నుంచి నటీమణులు దిగుమతి అవుతుంటారు. అయితే స్వతహాగా విజయవాడకు చెందిన గాయిత్రి

# మహేష్ బాబు వారణాసిలో మరో సర్‌ప్రైజ్..



సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న వారణాసిపై రోజురోజుకూ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవలం తెలుగు ప్రేక్షకుల కోసమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో విపరీతమైన ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. రాజమౌళి గత చిత్రాలైన బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. అయితే వారణాసి విషయంలో మాత్రం ఆయన మరింత భారీగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. కథ, విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు, ప్రపంచ నిర్మాణం ఇలా ప్రతి అంశంలోనూ కొత్త అనుభూతిని అందించేలా సినిమాను తీర్చిదిద్దుతున్నారని టాక్. ఇక తాజాగా ఈ సినిమాకు సంబంధించి మరో ఆసక్తికరమైన విషయం సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. వారణాసిలోని కొన్ని కీలక సన్నివేశాల కోసం ప్రత్యేకమైన భాషను, లిపిని రూపొందించినట్లు సమాచారం.కథలోని ఒక ప్రత్యేక ప్రపంచాన్ని మరింత సహజంగా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగించేలా చూపించేందుకు ఈ కొత్త భాషను ఉపయోగించనున్నారనే ప్రచారం జరుగుతోంది. రాజమౌళి గతంలో బాహుబలి కోసం కిలికి అనే ప్రత్యేక భాషను సృష్టించిన విషయం తెలిసిందే. సినిమాలోని కల్పిత ప్రపంచానికి తగ్గట్టుగా ఆ భాషను రూపొందించడం అప్పట్లో ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించింది. ఇప్పుడు వారణాసి కోసం కూడా అలాంటి ప్రయోగమే చేస్తున్నారనే వార్త సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచుతోంది.

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224